LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి



8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,268 | పేజీలు -12 | శుక్రవారం - 23 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

బీసీ కులగణనలో తప్పులుంటే సరిచేస్తాం..

పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాల ఏర్పాటుకు హామీ

- సీఎం రేవంత్ కీలక ప్రకటన
- వివరాలు నమోదు కానివారు ప్రభుత్వానికి తెలియజేయాలని సూచన
- వచ్చే కేబినెట్‌లో కులగణన లెక్కలపై చర్చ
- ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే అంశాన్ని పరిశీలిస్తామని హామీ
- ముదిరాజ్ నాయకులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ



హైదరాబాద్: బీసీ కులగణనలో తమ వివరాలు నమోదు కాలేదని భావించే వారు ముందుకొస్తే లెక్కలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే బీసీ జనాభా లెక్కలను సవరించి, జాబితాలోకి రాని వారిని చేర్చుతామని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. హైదరాబాద్‌లోని మిగతా 2 లో

మరో 30 ఏళ్లు మీకు అధికారం రాదు.. రాహుల్‌పై అమిత్ షా ఫైర్



నిరసనల వేళ విదేశీ పర్యటనకు వెళ్లిన రాహుల్‌పై అమిత్ షా తీవ్ర విమర్శలు

మరో 30 ఏళ్ల పాటు కాంగ్రెస్‌కు అధికారం దక్కదని జోస్యం

రాహుల్ విదేశీ పర్యటనలపై బీజేపీ నేతల వరుస ఆరోపణలు

జార్జ్ సోరోస్ నుంచి క్లాసులు తీసుకునేందుకే రాహుల్ విదేశాలకు వెళ్లారన్న సంబిత్ పాత్రా



హైదరాబాద్‌లో 'అలయ్ బలయ్'.. అట్టహాసంగా ప్రారంభమైన వేడుకలు

- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ వేడుకలు
- మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం
- 'నషా ముక్త్ భారత్' థీమ్‌తో ఈ ఏడాది వేడుకల నిర్వహణ
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక ప్రదర్శనలు
- కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నట్లు సమాచారం



12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది..

- ఇప్పటికీ మన ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించలేదు
- ఇది కాలం తెచ్చిన కరువు కాదని మేం గతంలో కూడా చాలాసార్లు చెప్పాం
- కరువు పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైపోయారు
- పత్తి లాంటి పంట కనీసం దిగుబడి కాదు.. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు
- అనేక జిల్లాల్లో ప్రజలు తాగునీటికి, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు



తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ.. 6 గంటల్లోనే శ్రీవారి సర్వదర్శనం

తిరుమలలో గణనీయంగా తగ్గిన భక్తుల రద్దీ

ప్రస్తుతం 12 కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులు

సర్వదర్శనం 6 గంటల్లో పూర్తి

పండుగ సాయన్న తన పోరాటంతో ఎందరికో ఆదర్శంగా నిలిచారు

- స్వతంత్ర భారతదేశంలో ఎవరూ చేయని పని, జనగణనలో కులగణన చేసి చూపించాం.
- 25 లక్షలకు పైగా రైతులకు రూ. 2 లక్షల మేరకు రుణమాఫీ చేశాం
- నిరుపేదలకు 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం



హైదరాబాద్: ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏ గ్రూపులో చేర్చే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. నిరుపేదల కోసం జీవితాలను త్యాగం చేసిన పోరాటయోధులు మిగతా 2 లో

వైసీపీ ఎత్తుగడలను సమర్థంగా ఎదుర్కొనేందుకు కూటమి సిద్ధంగా ఉంది

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో హుటాహుటిన భేటీ

- కూటమిలో సీట్ల సర్దుబాటు, నామినేషన్లపై కీలక నిర్ణయాలు
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వ్యూహంపై ఇరువురు నేతల చర్చ
- వైసీపీ ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు ఉమ్మడి కార్యాచరణ
- ప్రొటోకాల్ లేకుండా నేరుగా చంద్రబాబు నివాసానికి పవన్.. పరిషత్ పోరుపై కీలక మంతనాలు!



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఊహించని, ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎలాంటి అధికారిక హంగు ఆర్భాటాలు లేకుండా అత్యంత సాధారణ వ్యక్తిలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి చేరుకున్నారు. సైరన్ మోగించే కాన్వాయ్ గానీ, భద్రతా సిబ్బంది గానీ లేకుండా ఆయన నేరుగా సీఎం ఇంటికి వెళ్లడం మిగతా 2 లో




ప్రకృతితో ఘర్షణ వద్దు.. విపత్తులను తప్పించలేం: 'అలయ్ బలయ్'లో వెంకయ్యనాయుడు

- హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన అలయ్ బలయ్ వేడుకలు
- ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించిన వెంకయ్యనాయుడు
- రాజకీయాలకు అతీతంగా హాజరైన వివిధ పార్టీల నేతలు
- 'నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' ఇతివృత్తంతో కార్యక్రమం
- ఐక్యతను చాటిన సాంస్కృతిక సమ్మేళనమని వక్తుల ప్రశంస

ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్

తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లవద్దని స్పష్టం

- రాష్ట్రవ్యాప్తంగా 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలతో కలిపి మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల తదుపరి ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ
- రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, నామినేషన్ల దాఖలుకు అడ్డంకులు ఎదురయ్యాయన్న ఫిర్యాదులపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ



తెలుగు రాష్ట్రాలకు మళ్లీ వర్షాలు.. బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం

- ఏపీ, తెలంగాణలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం
- ఆంధ్రప్రదేశ్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల హెచ్చరిక
- తెలంగాణలో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి జల్లులు

కేటీఆర్ గడ్డం పెరుగుతుందేమో కానీ సీఎం మాత్రం కాలేరు

అందుకే కేటీఆర్ గడ్డం పెంచుతున్నారట.. బీజేపీ ఎంపీ అర్వింద్ సెటైర్లు!

గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతారని ఎవరో చెప్పడంతోనే కేటీఆర్ అలా చేస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు

గతంలో కేసీఆర్ పాత సచివాలయానికి వెళ్తే ఓడిపోతారని ఎవరో చెప్పడంతో కొత్త సచివాలయం నిర్మించారని వ్యాఖ్య

2028లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయమన్న అర్వింద్

రేవంత్‌రెడ్డిపై హైకమాండ్ అసంతృప్తిగా ఉందని వ్యాఖ్య





హైదరాబాద్: తెలంగాణలో బీజేపీ మౌనంగా ఉందన్న ప్రచారాన్ని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తోసిపుచ్చారు. మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రమౌళి రంగిశెట్టి
www.localguidenews.com

పండుగ సాయన్న తన పోరాటంతో
ఎందరికో ఆదర్శంగా నిలిచారు

హైదరాబాద్: ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏ గ్రూపులో చేర్చే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. నిరుపేదల కోసం జీవితాలను త్యాగం చేసిన పోరాటయోధులు పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ట్యాంక్ బండ్ పరిసరాల్లో ప్రతిష్టించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పండుగ సాయన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సాయన్నపై రూపొందించిన పాటలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ముదిరాజ్ కమ్యూనిటీని బీసీ-డీ నుంచి మరో గ్రూపులోకి మార్చే అంశంపై గతంలో సరైన లెక్కలు లేవన్న కారణంగా న్యాయస్థానాలు ఆ ప్రతిపాదనను తిరస్కరించాయని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రాతిపదికగా భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా ముదిరాజ్‌లను గ్రూపు-ఏ లోకి మార్చడంపై మంత్రివర్గ ఉపసంఘం సమగ్రంగా అధ్యయనం చేస్తుందని తెలిపారు. ఈ ఉపసంఘం న్యాయనిపుణులు, అధికారులతో సంప్రదింపులు జరిపిన మీదట, మంత్రివర్గంలో చర్చించి ముదిరాజ్‌లకు న్యాయం జరిగేలా సరైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం నిర్వహించిన కులగణనతో ఇప్పుడు బీసీల లెక్కలు పక్కాగా ఉన్నాయని, పక్కా ప్రణాళికతో సముచిత నిర్ణయం తీసుకుంటామన్నారు. ముదిరాజ్‌లను బీసీ-ఏ గ్రూపులో చేర్చడం ద్వారా గంగపుత్రులకు అన్యాయం జరుగుతుందన్న అనుమానాలు, అపోహలు ఉన్నాయని, అన్ని వివరాలపై ఆ వర్గాలతో చర్చించి వారిలోని అపోహలను దూరం చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి సూచించారు. స్వతంత్ర భారతదేశంలో ఎవరూ చేయని పని, జనగణనలో కులగణన చేసి చూపించాం. 2024 ఫిబ్రవరి 4న కమిషన్ ఏర్పాటు చేసి సరిగ్గా ఏడాదికి 2025 ఫిబ్రవరి 4 నాటికి కులగణన లెక్కలు చేసి దేశానికి ఆదర్శంగా నిలబడ్డాం. ఆ కులగణన లెక్కలే బలహీనవర్గాలకు ధైర్యాన్నిచ్చాయి. అడిగే హక్కును కల్పించింది. ప్రతి ఇంటి తలుపుతట్టి సమాచారాన్ని నిక్షిప్తం చేశారు. లెక్కల్లో తేడాలు ఉన్నాయని భావిస్తే, ఏదైనా కారణంతో ఎవరి వివరాలైనా నమోదు కాకపోతే, వారి వివరాలను నమోదు చేయించండి. ఒకటి అరా ఎక్కడైనా తప్పిపోతే లెక్కలను సవరించుకోవడం మన బాధ్యత. ప్రభుత్వం ఓపెన్ మైండ్ తో ఉంది. పక్కాగా లెక్కగట్టి సామాజిక న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ ఆశయం. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో పక్కా న్యాయం జరగాలన్నదే లక్ష్యం. అని ముఖ్యమంత్రి గారు వివరించారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కోసం చాలామంది బిడ్డలు ప్రాణాలు కోల్పోయారని, 40 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యను ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించిందని గుర్తుచేశారు. దేశంలోనే ఎస్సీ కులాల వర్గీకరణ చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలబడ్డామని చెప్పారు. ఇలా జటిలమైన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని అన్నారు. ఆలస్యమైనా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాది. ఈ జాతి సమస్యలపై సంపూర్ణ అవగాహన నాకుంది. నిరుపేదలు, బహుజనులకు అండగా వారి భూములను రక్షించాలని, జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పౌరుషంతో నేలకొరిగినా ఫరవాలేదని సర్వం ఒడ్డి పండుగ సాయన్న పోరాటం చేశారని కొనియాడారు. నిరుపేదలు పండుగ సాయన్న పేరును జానపదాల రూపంలో పల్లెల్లో ఇప్పటికీ స్మరిస్తారని చెప్పారు. ఆ గొప్ప పోరాటయోధుడు పాలమూరు బిడ్డ అయినందుకు నాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. జాతి మొత్తం తలెత్తుకునే విధంగా చరిత్ర పుటల్లో పండుగ సాయన్నకు ఒక పేజీ ఉండాలి. సమాజానికి ఉపయోగపడేది ఏదైనా తక్షణ నిర్ణయం తీసుకుంటానని చెప్పారు.

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ.. గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలు వేటినీ రద్దు చేయకపోగా వాటిని మరింత మెరుగ్గా రెండింతలు చేసి అమలు చేస్తున్నామని వివరించారు. గతంలో 2 రూపాయలకే కిలో బియ్యం పథకం ఉంటే ఇప్పుడు రాష్ట్రంలో 3.48 కోట్ల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత కరెంటిస్తే, ఇప్పుడు 200 యూనిట్ల లోపు వినియోగదారులు 55 లక్షల కుటుంబాలకు ఉచితంగా గృహవిద్యుత్ ఇస్తున్నాం. రూ. 2 లక్షలున్న రాజీవ్ ఆరోగ్యశ్రీని పరిమితిని రూ. 10 లక్షలకు పెంచాం. రైతు భరోసా రూ. 10 వేలు ఉంటే రూ. 12 వేలకు పెంచి ఇస్తున్నాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. అందుకోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 14 వేల కోట్లకు పైగా వెచ్చించింది. 25 లక్షలకు పైగా రైతులకు రూ. 2 లక్షల మేరకు రుణమాఫీ చేశాం. నిరుపేదలకు 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి ఏ పథకం ఆపలేదు. మంచి పని ఎవరు చేసినా వాటిని మరింత మెరుగ్గా చేసి అమలు చేశామే తప్ప ఏ ఒక్కటీ ఆపలేదు అని స్పష్టం చేశారు. సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, జ్యోతీరావు పూలే, చాకలి ఐలమ్మ ఎంతో మంది బహుజనుల కోసం పోరాడిన యోధులని గుర్తుచేశారు. కొందరు పోరాటయోధుల చరిత్రను కనుమరుగు చేశారు. జాతి కోసం జీవితాంతం తపించి, సర్వం త్యాగం చేసిన వారికి చరిత్రలో స్థానం లేకపోతే, ఈ నేల ఉన్నా లేకపోయినా ఒకటే అని వ్యాఖ్యానించారు. సర్వాయి పాపన్న గౌడ్, జ్యోతీరావు పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేసినట్టుగానే ట్యాంక్ బండ్ చుట్టూ ఉన్న ప్రాంతంలో దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ఏర్పాటు చేస్తాం అని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, వాకిటి శ్రీహరి గారు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ గారు, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, ఈటల రాజేందర్ గారు, సలహాదారు వీ హనుమంతరావు గారు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రకృతితో ఘర్షణ వద్దు.. విపత్తులను తప్పించలేం
'అలయ్ బలయ్'లో వెంకయ్యనాయుడు

హైదరాబాద్: ప్రకృతితో సామరస్యంగా జీవించడం అత్యంత ఆవశ్యకమని, ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక 'అలయ్ బలయ్' అని ఆయన కొనియాడారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేదుకలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సమైక్యతను చాటారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, లౌకిక దేశంలో ఏ మతాన్ని, పండుగను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' సాధనను దేశ ప్రజలందరూ తమ ఉమ్మడి జాతీయ లక్ష్యంగా మలుచుకోవాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అలయ్ బలయ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తెలిపారు. 'నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' (మత్తుపదార్థాల రహిత - అభివృద్ధి చెందిన భారతదేశం) అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేదుకలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహూతులను అలరించాయి.

పవన్ రాజీనామా అంటూ ఫేక్ న్యూస్: సైబర్ చర్యల
హెచ్చరికతో క్షమాపణ చెప్పిన వాట్సాప్ గ్రూప్ అడ్మిన్

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన పదవికి రాజీనామా చేస్తున్నారంటూ వాట్సాప్‌లో తప్పుడు సమాచారాన్ని సర్క్యులేట్ చేసిన ఓ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ క్షమాపణలు చెప్పారు. ఈ ఫేక్ న్యూస్‌ను తీవ్రంగా పరిగణించిన ఉప ముఖ్యమంత్రి కార్యాలయం సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించడంతో, సదరు అడ్మిన్ వెనక్కి తగ్గారు. సోషల్ మీడియాలో వచ్చిన ఒక పోస్ట్ చూసి, నిజానిజాలు నిర్ధారించుకోకుండా "పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా" అని గ్రూప్‌లో షేర్ చేసినట్లు అడ్మిన్ తన వివరణలో తెలిపారు. ఇది ఎలాంటి దురుద్దేశంతో జరగలేదని, పొరపాటున జరిగిందని పేర్కొన్నారు. ఈ ఘటనపై పవన్ కల్యాణ్‌కు, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, గ్రూప్ సభ్యులకు మనస్ఫూర్తిగా క్షమాపణ చెబుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పూర్తి వివరాలు తెలుసుకున్నాకే పోస్టులు షేర్ చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు, పవన్ రాజీనామా చేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంపై డిప్యూటీ సీఎం కార్యాలయం తీవ్రంగా స్పందించింది. "డిప్యూటీ సీఎంఓ, ఆంధ్రప్రదేశ్" పేరుతో నడుస్తున్న ఫేక్ వాట్సాప్ ఛానెల్‌పై, ఇతర తప్పుడు ప్రచారాలపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసి, ఎఫ్ఐఆర్ నమోదు చేయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ కార్యాలయం పేరును దుర్వినియోగం చేస్తూ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ అధికారిక హెచ్చరికల నేపథ్యంలోనే వాట్సాప్ అడ్మిన్ క్షమాపణ చెప్పినట్లు స్పష్టమవుతోంది.

స్థానిక ఎన్నికలు ఆపేందుకు వైసీపీ హింసాత్మక కుట్ర: పట్టాభిరామ్

అమరావతి: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను హింసతో అడ్డుకోవాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని, అందుకే దాడులు, అరాచకాలకు పాల్పడుతోందని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రంగా ఆరోపించారు. సకాలంలో ఎన్నికలు పూర్తి చేయకపోతే 16వ ఆర్థిక సంఘం నుంచి రాష్ట్రానికి రావాల్సిన రూ.12,500 కోట్ల నిధులు శాశ్వతంగా నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, దానిని అడ్డుకునేందుకు వైసీపీ యత్నిస్తోందని పట్టాభిరామ్ విమర్శించారు. "పంజాబ్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి కిరాయి గూండాలను, షార్ప్ షూటర్లను రప్పించి పుంగనూరు, కడప, రాయచోటి వంటి ప్రాంతాల్లో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. చిత్తూరులో వాకర్ సాయంతో నామినేషన్ వేయడానికి వచ్చిన వృద్ధురాలిపై దాడి చేసి పత్రాలు లాక్కోవడం వైసీపీ రాక్షసత్వానికి నిదర్శనం" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నామినేషన్లు అడ్డుకుంటోందని వైసీపీ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, గణాంకాలే దీనికి నిదర్శనమని పట్టాభిరామ్ అన్నారు. "ఎంపీటీసీ ఎన్నికల్లో తొలిరోజే వైసీపీ తరపున 1,918 నామినేషన్లు పడ్డాయి. జెడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ (128) కన్నా ఎక్కువగా వైసీపీ (192) నామినేషన్లు దాఖలు చేసింది. మేమే అడ్డుకుంటే ఇన్ని నామినేషన్లు ఎలా వేశారు?" అని ఆయన ప్రశ్నించారు. 2020-21లో వైసీపీ పాలనలో 25% ఎంపీటీసీ, 20% జెడ్పీటీసీ స్థానాలను బలవంతంగా ఏకగ్రీవం చేశారని, తన ప్రాణాలకు రక్షణ కావాలని నాటి ఎన్నికల కమిష సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం వక్రీకరిస్తూ ఎన్నికలు వాయిదా పడ్డాయని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని పట్టాభిరామ్ మండిపడ్డారు. పిటిషనర్ల వినతిని పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాలని మాత్రమే ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించిందని, ఆ ఆర్డర్ కాపీని ఆయన మీడియాకు చూపించారు. ఈసీ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం గౌరవిస్తుందని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరిస్తూ, "పీకలు కోస్తాం" అంటూ బెదిరించిన వైసీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డిపై ఈసీకి ఫిర్యాదు చేశామన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి గొడ్డలి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎంత వరకైనా పోరాడదాం: జగన్

అమరావతి: వైసీపీ అధినేత జగన్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరుగుతున్న హింస, అక్రమాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతోందని ఆరోపించిన జగన్, ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయపోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. "చంద్రబాబు వ్యవస్థీకృతంగా, ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతున్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నవారే హింసకు పాల్పడటం ఎక్కడా చూసి ఉండం. పోలీసులను వాడుకుని ఈ దారుణాలన్నీ చంద్రబాబు చేయిస్తున్నారు" అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు ధైర్యం ప్రదర్శిస్తున్నారని జగన్ ప్రశంసించారు. "క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఘటనలపై ఆధారాల సేకరణ చాలా అవసరం. పటిష్ఠ ఆధారాలను కోర్టుల ముందు ఉంచడం ద్వారా న్యాయపోరాటం చేద్దాం. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎందాకైనా పోరాటం చేద్దాం" అని జగన్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.

బీసీ కులగణనలో తప్పులుంటే సరిచేస్తాం..
సీఎం రేవంత్ కీలక ప్రకటన

హైదరాబాద్: బీసీ కులగణనలో తమ వివరాలు నమోదు కాలేదని భావించే వారు ముందుకొస్తే లెక్కలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే బీసీ జనాభా లెక్కలను సవరించి, జాబితాలోకి రాని వారిని చేర్చుతామని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో ఎవరూ చేయని సాహసం తమ ప్రభుత్వం చేసిందని, ఏడాదిలోనే కులగణన పూర్తి చేసి తొలిసారిగా బీసీల జనాభా లెక్కలను తేల్చామని అన్నారు. ఏ కులం వారైనా తమ జనాభా తక్కువగా నమోదైందని భావిస్తే సంబంధిత వివరాలు అందించాలని సూచించారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి లెక్కలను మరింత పక్కాగా చేస్తామని వెల్లడించారు. తనకు అవకాశం ఉంటే తన కుర్చీ చుట్టూ బలహీనవర్గాలను కూర్చోబెట్టుకోవాలన్నదే తన ఆలోచన అని రేవంత్ రెడ్డి అన్నారు. ముదిరాజ్‌లను ప్రస్తుతం బీసీ-డీ జాబితా నుంచి బీసీ-ఏలోకి మార్చాలన్న డిమాండ్‌పైనా సీఎం స్పందించారు. ఈ అంశంపై ముదిరాజ్ నాయకులు న్యాయ నిపుణులను సంప్రదించి, ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గంగపుత్రుల్లో ఉన్న అపోహలను కూడా తెలుసుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన పలువురికి పదవులు కల్పించామని, మిగిలిన నాయకులకు కూడా త్వరలో అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు. తన పనితీరుపై మాట్లాడుతూ పరోక్షంగా గత సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. తనకు ఇంకా వయసు, ఓపిక ఉన్నాయని, తాను ఫామ్‌హౌస్‌లో పడుకునే రకాన్ని కాదని వ్యాఖ్యానించారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. పండుగ సాయన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ట్యాంక్‌బండ్ సమీపంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. బలహీనవర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

మరో 30 ఏళ్లు మీకు అధికారం రాదు..
రాహుల్‌పై అమిత్ షా ఫైర్

ఢిల్లీ: ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆయనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మరో మూడు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై ఇండియా కూటమి దేశవ్యాప్త నిరసనలు చేపట్టిన తరుణంలో రాహుల్ విదేశాల్లో ఉండటాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంది. ఢిల్లీలో యమునా నది ప్రక్షాళనకు సంబంధించిన రూ.8,941 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం అమిత్ షా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను మాట్లాడేది మీకు వినబడదని నాకు తెలుసు, మీరు ఎక్కడో విదేశాల్లో కూర్చున్నారు. ఎందుకు వెళ్లారో కూడా చెప్పరు, అది మీ వ్యక్తిగత విషయం.. కానీ ఢిల్లీకి తిరిగి వచ్చాక నా మాట వినండి, మరో 30 ఏళ్ల పాటు మీ వంతు రాదు" అని అమిత్ షా చురకలంటించారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వియత్నాంలో ఉన్నట్లు సమాచారం. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, దీనిలో జ్ఞానేశ్ కుమార్ పాత్ర ఉందని ఆరోపిస్తూ ఇండియా కూటమి పార్టీలు ఆందోళనలు చేస్తున్న సమయంలో రాహుల్ విదేశీ పర్యటనకు వెళ్లడంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలో నిరసనల్లో అబద్ధాలు చెప్పి అలసిపోయి, రాహుల్ విహారయాత్రకు వెళ్లారని బీజేపీ ఎద్దేవా చేసింది. ఆయన వియత్నాం విమానంలో ఉన్నట్లుగా చెబుతున్న ఒక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేస్తూ.. "రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వెనుక ఉన్న అజెండా ఏమిటి?" అని ప్రశ్నించింది. ఇదే అంశంపై బీజేపీ నేత సంబిత్ పాత్రా మాట్లాడుతూ.. పాలన మార్పునకు కుట్ర పన్నుతున్నారని, జార్జ్ సోరోస్ నుంచి క్లాసులు తీసుకోవడానికే రాహుల్ విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కాంగ్రెస్ నేత విరామం కోసం విదేశాలకు వెళుతున్నారా? లేక తన అరాచక సహాయకారులను కలవడానికి వెళుతున్నారా? అని మరో బీజేపీ నేత ప్రదీప్ భండారీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా విపక్షాల ఓట్ల దొంగతనం ఆరోపణలను కూడా అమిత్ షా తిప్పికొట్టారు. చాలా రాష్ట్రాల్లో దశాబ్దాలుగా ప్రతిపక్షాలు అధికారంలో లేకుండా పోయాయని గుర్తుచేశారు. "నిరసనలు, ప్రదర్శనలతో ఏమీ సాధించలేరు. మీరు ఎక్కడైతే ఎన్నికయ్యారో అక్కడ ప్రజల కోసం ప్రణాళికలు తీసుకురండి" అని విపక్షాలకు హితవు పలికారు.

కేటీఆర్ గడ్డం పెరుగుతుందేమో కానీ సీఎం మాత్రం కాలేరు

హైదరాబాద్: తెలంగాణలో బీజేపీ మౌనంగా ఉందన్న ప్రచారాన్ని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తోసిపుచ్చారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాషాయ సునామీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ గెలుపు కోసం తెరవెనుక పనులు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు లేకుండానే విజయం సాధిస్తామని అన్నారు. గురువారం నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పరస్పరం కాపాడు కుంటున్నారని అర్వింద్ ఆరోపించారు. రాష్ట్రంలో ఈ రెండు పార్టీల మధ్య పొత్తు చర్చలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ హైకమాండ్ సీఎం రేవంత్‌రెడ్డిపై అసంతృప్తితో ఉందని, బీఆర్ఎస్‌తో పొత్తు ద్వారా ఆయనను పదవి నుంచి తప్పించే ఆలోచనలో ఉందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పాలనలో అవినీతికి వేదికగా మారిందని అర్వింద్ విమర్శించారు. గతంలో లక్షల కోట్లు దోచుకున్నారంటూ ఆరోపణలు ఎదుర్కొన్న బీఆర్ఎస్‌కు ప్రజలు మళ్లీ ఎందుకు ఓటేస్తారని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో పెయిడ్ ప్రచారాలు చేయించుకుంటూ ఆ పార్టీ గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. త్వరలో పత్రికలు, టీవీ ఛానళ్లు, సోషల్ మీడియా వేదికలపై బీజేపీ మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని చెప్పారు. తమ ప్రశ్నలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాల్సి వస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కనుమరుగవుతుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌ను ఎవరూ ఓడించాల్సిన అవసరం లేదని, ఆ పార్టీనే కనుమరుగవుతుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గడ్డం పెంచడంపైనా అర్వింద్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతారని ఎవరో చెప్పడంతోనే కేటీఆర్ అలా చేస్తున్నారేమోనని సెటైర్ వేశారు. గతంలో కేసీఆర్ పాత సచివాలయానికి వెళ్తే ఓడిపోతారని ఎవరో చెప్పడంతో కొత్త సచివాలయం నిర్మించారని, అయినా ఎన్నికల్లో గెలవలేకపోయారని అన్నారు. ముఖ్యమంత్రి కావాలనే ఆశతో గడ్డం పెంచుకోవడం కేటీఆర్‌తోనే మొదలుకాలేదని, గతంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా గడ్డం పెంచారని గుర్తుచేశారు. ఆయన గడ్డం పెరిగిందే తప్ప కాంగ్రెస్ పార్టీ బలపడ లేదని వ్యాఖ్యానించారు. కేటీఆర్ గడ్డం పెరుగుతుందేమో కానీ సీఎం మాత్రం కాలేరంటూ అర్వింద్ ఎద్దేవా చేశారు.

వైసీపీ ఎత్తుగడలను సమర్థంగా ఎదుర్కొనేందుకు కూటమి సిద్ధంగా ఉంది

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఊహించని, ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎలాంటి అధికారిక హంగు ఆర్భాటాలు లేకుండా అత్యంత సాధారణ వ్యక్తిలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి చేరుకున్నారు. సైరన్ మోగించే కాన్వాయ్ గానీ, భద్రతా సిబ్బంది గానీ లేకుండా ఆయన నేరుగా సీఎం ఇంటికి వెళ్లడం అందరినీ ఆశ్చర్యపరిచింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన కొన్ని గంటల్లోనే ఈ భేటీ జరగడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేయలేకపోయిన వారికి మరో 48 గంటల సమయం ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) సుప్రీంకోర్టు సూచించడమే ఈ ఆకస్మిక సమావేశానికి ప్రధాన కారణం. ఈ ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రంలో 19 మున్సిపాలిటీలతో పాటు జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై చంద్రబాబు, పవన్ లోతుగా చర్చించారు. న్యాయస్థానం ఆదేశాలను అమలు చేస్తూనే, ఈ పరిణామాన్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్కి

పాకబండ బజార్లో అమ్మవారి విగ్రహం భారీ విగ్రహము, నాలుగో వార్షికోత్సవం ఖమ్మం



అక్టోబర్ 22: లోకల్ గైడ్ : పాకబండ బజారులో బేడ బుడగ జంగాలు వారి ఆధ్వర్యంలో కనకదుర్గమతా విగ్రహాన్ని(4వ వార్షికోత్సవం)స్థానిక 21,22,24,డివిజన్ ప్రజలు ఎంతో ఆనందముగా కోలాటలతో ముగ్గుల పోటీలతో మరియు డాన్స్ లతో ఉత్సాహంగా కన్నుల పండుగలమ జరుపుకున్నారు, అమ్మవారి ఆశీర్వాదంతో 3000 మందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది,దీనిలో లడ్డు పాట పప్రాసాబు కుటుంబం వారు పాడుకున్నారు, ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శి, క్యాషియర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్, జ్యోతి రమేష్ నాయక్





లోకల్ గైడ్ అక్టోబర్ 22మహబూబాబాద్ : మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ రెడ్డిని గెలిపించేందుకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలి... మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ క్యాంపు కార్యాలయంలో పట్టభద్రుల ఓటరు నమోదు హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ రెడ్డిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని,అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. 25 వేల పట్టభద్రుల ఓటు నమోదును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పట్టభద్రులు ఎవరైనా సరే ప్రతి ఒక్కరూ మండల కేంద్రాల్లో గాని పట్టణ కేంద్రంలో గాని జిల్లా కేంద్రంలో గాని వారి యొక్క సంబంధిత కోఆర్డినేటర్లను ఎవరైతే ఆక్టివ్ గా ఉంటారో సోషల్ మీడియా వారియర్స్ ను సద్వినియోగం చేసుకొని మరి పురుషోత్తం రెడ్డి గెలిపించాలన్నారు పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని జ్యోతి రమేష్ నాయక్ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో పలు వార్డుల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పట్టభద్రుల ఓటు నమోదు దారులు, తదితరులు , పాత్రికేయ మిత్రులు, కార్యకర్తలు,పాల్గొన్నారు

మెదక్ కలెక్టరేట్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి ఉత్సవాలు



మెదక్ అక్టోబర్ 22(లోకల్ గైడ్) : పేదల హక్కుల కోసం పోరాడి, పెత్తందారుల గుండెల్లో గుబులు పుట్టించిన వీరుడు పండుగ సాయన్న అని ముది రాజ్ సంఘం నాయకులు కొనియాడారు. ఆయన పోరాట చరిత్ర, ప్రజాసేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో పండుగ సాయన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలు, సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుల జీవిత చరిత్రలను యువత తెలుసుకోవాలని సూచించారు. పండుగ సాయన్న పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ, పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ఆయన చరిత్రను భావితరాలకు పరిచయం చేసేందుకు పాఠ్యాంశాల్లో, సామాజిక కార్యక్రమాల్లో విస్తృతంగా ప్రస్తావించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, ముదిరాజ్ సంఘం నాయకులు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పదోన్నతితో బాధ్యత పెరుగుతుంది.. ప్రజలకు మెరుగైన సేవలందించాలి



మెదక్, అక్టోబర్ 22(లోకల్ గైడ్) : పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ సూచించారు. మెదక్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు పోలీసు సిబ్బందికి పదోన్నతులు లభించాయి. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వారికి ర్యాంక్ చిహ్నాలను అలంకరించి అభినందించారు. కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న షరీఫ్, రాజు, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, వెంకయ్యలకు పదోన్నతులు లభించగా, టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సంగయ్య, రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మల్లేశం ఏఎస్ఐలుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని పదోన్నతి పొందిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

పేద పిల్లలకు ప్రైవేటు బడుల్లో 25% కోటా: ప్రకటనలకే పరిమితం కాకూడని హక్కు!

ఉత్తర్వులు జారీ చేయడం కాదు..

తరగతి గదుల్లో ప్రవేశాలు కల్పించడమే అసలు పరీక్షలి

సంపాదకీయం: వనం రామకృష్ణ



లోకల్ గైడ్ న్యూస్ : ఒకవైపు నాణ్యమైన విద్య అందించాలనే తపన.. మరోవైపు ప్రైవేటు పాఠశాలల ఫీజులు భరించలేని ఆర్థిక పరిస్థితి. ఈ రెండింటి మధ్య నలిగిపోయే పేద కుటుంబాలకు విద్యాహక్కు చట్టంలోని 25 శాతం ప్రవేశాల నిబంధన ఒక ఆశాకిరణం. అయితే ఆ హక్కు చట్టపుస్తకాల్లో కనిపిస్తున్నంత స్పష్టంగా పాఠశాలల ప్రవేశాల్లో కనిపిస్తోందా? అర్హులైన పిల్లలకు నిజంగా సీట్లు దక్కుతున్నాయా? లేక ప్రభుత్వ ప్రకటనలు, ఉత్తర్వులకే పరిమితమవుతోందా? తెలంగాణలో విద్యాహక్కు చట్టం అమలుపై ఇప్పుడు సమాధానం కావాల్సిన ప్రశ్నలివి.

చట్టం హామీ ఇచ్చింది.. అమలు ఏ మేరకు

విద్యాహక్కు చట్టం--2009లోని సెక్షన్ 12(1)(సి) ప్రకారం, వర్తించే ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రవేశ స్థాయి తరగతిలో కనీసం 25 శాతం సీట్లను ఆర్థికంగా బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హులైన పిల్లలకు కేటాయించాలి. చట్టంలోని పరిధి, మినహాయింపులు, సంబంధిత న్యాయస్థానాల తీర్పులను పరిగణనలోకి తీసుకుంటూనే ఈ నిబంధనను అమలు చేయాలి. ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టంగా గుర్తించాలి. 25 శాతం అంటే పాఠశాలలోని మొత్తం విద్యార్థుల్లో నాలుగో వంతు కాదు. ప్రవేశ స్థాయి తరగతిలోని సీట్లకు సంబంధించిన నిబంధన ఇది. అలాగే ప్రతి ప్రైవేటు విద్యాసంస్థకు ఎలాంటి మినహాయింపులు లేకుండా ఒకే విధంగా వర్తిస్తుందని భావించడం కూడా సరికాదు. ఈ నిబంధన వెనుక ఉన్న లక్ష్యం మాత్రం స్పష్టం. కుటుంబ ఆర్థిక పరిస్థితి కారణంగా పిల్లలకు నాణ్యమైన విద్యావకాశాలు దూరం కాకూడదు. విద్య సామాజిక అంతరాలను తగ్గించాలి. పేదరికం పిల్లల భవిష్యత్తును నిర్ణయించే పరిస్థితిని మార్చాలి. ఆ లక్ష్యం నెరవేరాలంటే చట్టంలోని హక్కు ఆచరణలోకి రావాలి.

ఉత్తర్వు వేరు.. ప్రవేశం వేరు!

తెలంగాణ ప్రభుత్వం 2024 అక్టోబర్ 19న జారీ చేసిన మెమోలో 2025--26 విద్యా సంవత్సరం నుంచి ఆర్‌టీఈ సెక్షన్ 12(1)(సి) అమలుకు చర్యలు చేపట్టినట్లు సంబంధిత నివేదికలు పేర్కొన్నాయి. అయితే ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం ఒక దశ మాత్రమే. అర్హులైన పిల్లలు దరఖాస్తు చేసుకోవడం, పారదర్శకంగా ఎంపిక కావడం, పాఠశాలల్లో ప్రవేశాలు పొందడం మరో దశ. తెలంగాణ హైకోర్టులో ఈ అంశంపై జరిగిన విచారణ సందర్భంగా అమికస్ క్యూరియే అమలు తీరుపై సందేహాలు వ్యక్తం చేసినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. 2025 ఏప్రిల్‌లో విద్యాశాఖ ఉన్నతాధికారుల నుంచి అఫిడవిట్ సమర్పించాలని, మెమో అమలుకు తీసుకున్న చర్యలను వివరించాలని న్యాయస్థానం ఆదేశించినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఈ పరిణామాలు ఒక ముఖ్యమైన ప్రశ్నను ముందుకు తెస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల తర్వాత ఎన్ని పాఠశాలలు నిబంధనను అమలు చేశాయి? ఎంతమంది పిల్లలు ప్రవేశాలు పొందారు? దరఖాస్తు చేసిన వారిలో ఎంతమంది అర్హత సాధించారు? ఎంతమంది తిరస్కరణకు గురయ్యారు? ఈ వివరాలు లేకుండా అమలు విజయవంతమైందని చెప్పడం తొందరపాటే. తెలంగాణ విద్యా కమిషన్ కూడా ఆర్‌టీఈ నిబంధన సమగ్ర అమలుపై సిఫారసులు చేసినట్లు అందుబాటులో ఉన్న సమాచారంలో పేర్కొనబడింది. అయితే కమిషన్ సిఫారసులు, ప్రభుత్వ విధాన నిర్ణయాలు, వాస్తవ ప్రవేశాల గణాంకాలు మూడు వేర్వేరు అంశాలు. ఒకదాన్ని మరొకటిగా చూపకూడదు.

50 గ్రామీణ ఆవాసాలు.. 46 పట్టణ ప్రాంతాలు: స్పష్టత ఎక్కడ?

అక్టోబర్ 20న వెలువడిన వార్తా నివేదికల ప్రకారం, ప్రభుత్వ లేదా స్థానిక సంస్థల పాఠశాలలు కిలోమీటరు పరిధిలో లేని ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ తొలి దశలో 50 గ్రామీణ ఆవాసాలు, 46 పట్టణ ప్రాంతాలను గుర్తించినట్లు సమాచారం. దరఖాస్తులు, ధ్రువపత్రాల పరిశీలన, లాటరీ ద్వారా ఎంపిక వంటి విధానాలను పరిశీలిస్తున్నట్లు కూడా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ వివరాలను తుది అధికారిక జాబితాగా పరిగణించడానికి అవసరమైన ధ్రువీకరణ ఇంకా కావాలి. గుర్తించిన ప్రాంతాల పేర్లు ఏమిటి? వాటిలోని పాఠశాలలు ఏవి? ప్రవేశ స్థాయి సీట్లు ఎన్ని? దరఖాస్తుల స్వీకరణ ఎప్పుడు ప్రారంభమవుతుంది? ఎంపిక ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శకాలు ఎక్కడ అందుబాటులో ఉన్నాయి? ముఖ్యంగా, కిలోమీటరు పరిధిని ప్రాధాన్య ప్రమాణంగా తీసుకోవడానికి ఉన్న చట్టపరమైన ఆధారం ఏమిటి? ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉందనే కారణంతో ప్రైవేటు పాఠశాలలో ఆర్‌టీఈ ప్రవేశానికి అర్హత పూర్తిగా తొలగిపోతుందా? దీనిపై ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలి. ఒక ప్రాంతానికి ప్రాధాన్యం కల్పించే విధానం, చట్టం కల్పించిన హక్కును అనవసరంగా పరిమితం చేసే సాధనంగా మారకూడదు.

ప్రవేశం కల్పిస్తేనే సరిపోదు

ఆర్‌టీఈ కోటా సక్రమంగా అమలైతే పేద కుటుంబాలకు ఫీజుల భారం తగ్గుతుంది. పిల్లలకు మెరుగైన విద్యావాతావరణంలో చదివే అవకాశం లభిస్తుంది. విభిన్న సామాజిక, ఆర్థిక నేపథ్యాల నుంచి వచ్చిన పిల్లలు ఒకే తరగతి గదిలో చదవడం ద్వారా సమానత్వ భావన బలపడుతుంది. కానీ ప్రవేశ పత్రం ఇవ్వడంతో ప్రభుత్వ బాధ్యత ముగిసిపోదు. పుస్తకాలు, యూనిఫాం, ఇతర సదుపాయాల పేరుతో అదనపు ఖర్చులు విధిస్తున్నారా? అర్హత ఆధారంగా ప్రవేశం పొందిన పిల్లలను పాఠశాలల్లో వివక్షకు గురిచేస్తున్నారా? తరగతి గదుల్లో అవమానకరమైన ప్రవర్తన ఎదురవుతోందా? ఫిర్యాదులు వస్తే వాటిని ఎవరు పరిష్కరిస్తారు ఈ అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. అదే సమయంలో నిబంధన ప్రకారం పాఠశాలలకు చెల్లించాల్సిన రీయింబర్స్‌మెంట్ విషయంలోనూ స్పష్టత ఉండాలి. అర్హత నిర్ధారణ, చెల్లింపుల లెక్కింపు, నిధుల విడుదలకు సంబంధించిన విధానం పారదర్శకంగా ఉండాలి. ఆలస్యాలు ఉంటే వాటికి బాధ్యత వహించాల్సిన అధికారులను గుర్తించాలి.

పిల్లల హక్కులను కాపాడటం ఎంత ముఖ్యమో, అమలు వ్యవస్థలో జవాబుదారీతనాన్ని నిర్ధారించడం కూడా అంతే ముఖ్యం. సుప్రీంకోర్టు పర్యవేక్షణ.. రాష్ట్రానికి పరీక్ష ఆర్‌టీఈ నిబంధన అమలుపై జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్) పాత్రకు సంబంధించి సుప్రీంకోర్టు సెప్టెంబర్ 29న అసంతృప్తి వ్యక్తం చేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. రాష్ట్రాల నుంచి సమాచారం సేకరించడానికే కమిషన్ బాధ్యత పరిమితం కాదని, నిబంధన అమలుపై మరింత క్రియాశీలంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని న్యాయస్థానం స్పష్టం చేసినట్లు కథనాలు వెల్లడించాయి.అక్టోబర్ 27న జరగనున్న తదుపరి విచారణలో కమిషన్ ఉన్నతాధికారుల వ్యక్తిగత హాజరుకు సంబంధించిన ఆదేశాలు వెలువడినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణలో అమలు తీరుపై కూడా స్పష్టమైన, ధ్రువీకరించగల సమాచారం అందుబాటులో ఉండాలి. అయితే న్యాయస్థానం పర్యవేక్షణ ఉందని చెప్పడం మాత్రమే సరిపోదు. కోర్టుకు సమర్పించే అఫిడవిట్లు, శాఖల నివేదికలు, ప్రజలకు వెల్లడించే గణాంకాలు పరస్పరం సరిపోలాలి. పత్రాల్లో చూపిన పురోగతి, పాఠశాలల్లో జరిగిన ప్రవేశాల మధ్య వ్యత్యాసం ఉండకూడదు.

విద్యాశాఖ సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు

ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రజలకు కింది వివరాలను వెల్లడించాలి.

1. 2025--26 విద్యా సంవత్సరం: ఆర్‌టీఈ కోటా కింద జిల్లాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎంతమంది అర్హులయ్యారు? ఎన్ని ప్రవేశాలు జరిగాయి తిరస్కరణలకు కారణాలేమిటి

2. 2026--27 అమలు: ఆ విద్యా సంవత్సరానికి సంబంధించిన తుది ఉత్తర్వులు జారీ అయ్యాయా? జారీ అయితే ఉత్తర్వు సంఖ్య, తేదీ, అమలు షెడ్యూల్ ఏమిటి 3. ప్రాంతాల జాబితా: నివేదికల్లో ప్రస్తావించిన 50 గ్రామీణ ఆవాసాలు, 46 పట్టణ ప్రాంతాల అధికారిక జాబితా ఎక్కడ ఉంది? వాటిలోని పాఠశాలలు, ప్రవేశ స్థాయి సీట్ల వివరాలేమిటి 4. అర్హత ప్రమాణాలు: కిలోమీటరు పరిధి ప్రమాణానికి చట్టపరమైన ఆధారం ఏమిటి? ఆ ప్రమాణం వల్ల ఎంపిక ప్రక్రియకు దూరమయ్యే పిల్లలకు ఎలాంటి ప్రత్యామ్నాయం ఉంటుంది? 5. ఎంపిక ప్రక్రియ: దరఖాస్తుల స్వీకరణ, ధ్రువపత్రాల పరిశీలన, లాటరీ, ఎంపిక ఫలితాల ప్రకటన, అప్పీల్ విధానం ఏమిటి?6. రీయింబర్స్‌మెంట్: పాఠశాలలకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తారు? చెల్లింపుల గడువు, పెండింగ్ బకాయిల వివరాలు ఏమిటి?7. ఫిర్యాదుల పరిష్కారం: అదనపు ఫీజులు వసూలు చేయడం, ప్రవేశం నిరాకరించడం, వివక్ష చూపడం వంటి ఫిర్యాదులను ఏ అధికారి పరిష్కరిస్తారు? చర్యలపై ప్రజలకు సమాచారం ఎలా అందుతుంది?ఈ ప్రశ్నలకు సమాధానాలు ప్రకటనల్లో కాకుండా అధికారిక ఉత్తర్వులు, జిల్లా వారీ గణాంకాలు, పాఠశాలల జాబితాలు, ఫిర్యాదుల పరిష్కార నివేదికల రూపంలో రావాలి.

ముగింపు: హక్కుకు హామీ కాదు.. అమలు కావాలి

విద్యాహక్కు చట్టంలోని 25 శాతం కోటా పేద పిల్లలకు ప్రభుత్వం చేసే దయాదాక్షిణ్యం కాదు. చట్టం నిర్దేశించిన పరిధిలో అర్హులైన పిల్లలకు కల్పించాల్సిన విద్యావకాశం. అందువల్ల దాని అమలును ప్రకటనలతోనో, సమావేశాలతోనో, ఉత్తర్వుల సంఖ్యతోనో కొలవలేం.ప్రభుత్వం చేయాల్సింది స్పష్టం. అమలుకు సంబంధించిన తాజా ఉత్తర్వులను ప్రచురించాలి. అర్హత ప్రమాణాలను వివరించాలి. పాఠశాలల జాబితా, సీట్ల వివరాలను వెల్లడించాలి. దరఖాస్తుల నుంచి వాస్తవ ప్రవేశాల వరకు జిల్లా వారీ గణాంకాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. రీయింబర్స్‌మెంట్, పర్యవేక్షణ, ఫిర్యాదుల పరిష్కారానికి బాధ్యత వహించే అధికారులను గుర్తించాలి.

అక్టోబర్ 27 విచారణకు ముందు ఈ వివరాలను ధ్రువీకరించి ప్రజలకు అందించడం ప్రభుత్వ పారదర్శకతకు పరీక్షగా నిలుస్తుంది.

పేద పిల్లలకు పాఠశాల గేట్లు తెరుచుకున్నాయా లేదా అన్నదే అసలు కొలమానం. ఉత్తర్వు జారీ చేయడం పాలనా నిర్ణయం కావచ్చు. కానీ అర్హులైన పిల్లలకు సీటు కల్పించి, వివక్ష లేకుండా చదువు కొనసాగించేలా చూడటమే ఆ నిర్ణయానికి నిజమైన అర్థం. హక్కును ప్రకటించడం కాదు.. దాన్ని అందించడమే ప్రభుత్వ బాధ్యత.

వనం రామకృష్ణ,
మేధ్చల్ – మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి,


బుగ్గవాగు నీటిని గేట్ కారేపల్లి చెరువుకు మళ్లించడమే లక్ష్యం!తిరుమల రావు

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆశీస్సులతో ముందడుగు.. పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా.. స్వగ్రామ రైతుల సాగునీటి కష్టాలు తీరుస్తా -- కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు

కారేపల్లి(సింగరేణి), అక్టోబర్ 22 (లోకల్ గైడ్ న్యూస్): పుట్టి పెరిగిన స్వగ్రామం గేట్ కారేపల్లి రుణం తీర్చుకోవడంతో పాటు, తమ గ్రామ రైతుల సాగునీటి కష్టాలు తీర్చడమే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు స్పష్టం చేశారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆశీస్సులతో, ఆయన సహకారాన్ని తీసుకుంటూ గేట్ కారేపల్లి పెద్ద చెరువుకు బుగ్గవాగు నీటిని మళ్లించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనకు జన్మనిచ్చి, తనను తీర్చిదిద్దిన గడ్డకు చేతనైన సేవ చేయాలనే సంకల్పంతో ఈ ప్రయత్నానికి శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి మండలం గేట్ కారేపల్లి గ్రామ రైతులు సాగునీటి విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, పెద్ద చెరువుకు నీటిని తీసుకురావడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బుగ్గవాగు నుంచి నీటిని మళ్లించడంతో పాటు, గార్ల ముసివాగు నుంచి కొండలమ్మ చెరువుకు వచ్చే నీటిని గేట్ కారేపల్లి పెద్ద చెరువుకు మళ్లించే సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆశీస్సులతో రైతుల సమస్య పరిష్కారానికి కృషి

గేట్ కారేపల్లి పెద్ద చెరువుకు నీటిని మళ్లించే ప్రతిపాదనను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లి, ఆయన ఆశీస్సులు, సహకారంతో సంబంధిత అధికారులతో చర్చిస్తానని తిరుమలరావు తెలిపారు. రెండు మార్గాల్లో నీటి లభ్యత, సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలింపజేసి, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయించడంతో పాటు ప్రభుత్వ అనుమతులు, నిధుల మంజూరు కోసం కృషి చేస్తానని వెల్లడించారు. ఎమ్మెల్యే సహకారంతో ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లి స్వగ్రామ రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించడమే తన లక్ష్యమని వివరించారు.



పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడమే నా సంకల్పం

గేట్ కారేపల్లి తనకు కేవలం స్వగ్రామం మాత్రమే కాదని, తన బాల్యం గడిచిన, తనను తీర్చిదిద్దిన మట్టితో విడదీయలేని అనుబంధం ఉందని తిరుమలరావు పేర్కొన్నారు. తన గ్రామ రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే, వారికి అండగా నిలిచి సమస్య పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేయడం బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. పెద్ద చెరువుకు బుగ్గవాగు నీటిని మళ్లించే ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే గ్రామ రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడటంతో పాటు వ్యవసాయానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆశీస్సులు, సహకారంతో పుట్టిన గడ్డకు సేవ చేస్తూ, స్వగ్రామ రైతుల సాగునీటి కష్టాలు తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు స్పష్టం చేశారు.

విశ్వనాథపల్లి గ్రౌండ్‌ను అభివృద్ధి చేయాలి

ఫిజికల్ ప్రాక్టీస్‌కు వసతులు కల్పించాలని యువత డిమాండ్

కారేపల్లి, అక్టోబర్ 22 (లోకల్ గైడ్ న్యూస్): ప్రభుత్వ ఉద్యోగాల సాధనే లక్ష్యంగా కష్టపడుతున్న యువతకు ఫిజికల్ ప్రాక్టీస్ చేసుకునేందుకు అనువైన మైదానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని విశ్వనాథపల్లి గ్రామ యువత డిమాండ్ చేసింది. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని క్రీడా మైదానాన్ని శుభ్రపరిచి, అవసరమైన సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని కోరుతూ గురువారం పంచాయతీ కార్యదర్శి గుత్తా నాగలక్ష్మి, సర్పంచ్ ఇస్లావత్ రాజుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్, రైల్వే తదితర ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు శారీరక దారుఢ్య పరీక్షలు కీలకమని తెలిపారు. ఇందుకోసం ప్రతిరోజూ సాధన చేసేందుకు గ్రామంలో సరైన మైదానం అవసరమని పేర్కొన్నారు. మైదానాన్ని పరిశుభ్రపరిచి, ఫిజికల్ ప్రాక్టీస్‌కు అనువుగా తీర్చిదిద్దితే గ్రామ యువతకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వివరించారు.



యువత భవిష్యత్తుకు క్రీడా మైదానం ఎంతో అవసరం

గ్రామంలోనే ఫిజికల్ ప్రాక్టీస్‌కు అనువైన గ్రౌండ్ అందుబాటులో ఉంటే యువత సమయాన్ని ఆదా చేసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా సాధన చేయగలరని యువకులు పేర్కొన్నారు. మైదానం అభివృద్ధి చెందితే క్రీడల్లో ప్రతిభ కనబరచడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల ఎంపిక పరీక్షల్లో రాణించేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత అవసరాలను గుర్తించి పంచాయతీ పాలకవర్గం తక్షణమే స్పందించి గ్రౌండ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. యువత అందించిన వినతిపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి గుత్తా నాగలక్ష్మి, సర్పంచ్ ఇస్లావత్ రాజు వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు యువకులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సాయి, గణేష్, రాజేష్, అఖిల్, ఉమేష్, వినయ్, గణేష్, చరణ్, ప్రవీణ్, విష్ణు తదితరులు ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండ్డి

సత్తుపల్లి మున్సిపాలిటీ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న .. డాక్టర్ మట్టా రాగమయి దయానం



సత్తుపల్లి , లోకల్ గైడ్ : పట్టణం -12 వ వార్డు - ద్వారకాపూరి కాలనీ రోడ్ నెంబర్ 6 లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బూరుగు లలిత గారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసిన ....సత్తుపల్లి నియోజకవర్గం రాగమయి సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా ఈ సందర్భంగా ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి , మంత్రివర్యులు శ్రీ పొంగులేటి గారికి, శ్రీ తుమ్మల గారికి ప్రజలు తరుపున ధన్యవాదములు తెలియజేసిన..రాగమయి దయానంద్ అనంతరం ద్వారకాపూరి కాలనీ లో ఫోనుగంటి లక్ష్మణ చారి గారికి హార్ట్ స్టంట్ ఇటీవల వేసిన సందర్భంగా వారిని కలుసుకొని, వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించిన .....ఎమ్మెల్యే మట్టా రాగమయి

సాయన్న చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన....

మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్





లోకల్ గైడ్ అక్టోబర్ 22 : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సాయన్న 174వ జయంతి సందర్భంగా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనీ కలెక్టర్ కార్యాలయంలో సాయన్న జయంతి సందర్భంగా సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మహబూబాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ఈ సందర్భంగా అక్టోబర్ 22వ తేదీని సాయన్న జయంతిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల ముదిరాజ్ కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. సాయన్న జయంతికి అధికారిక గుర్తింపు లభించడం ఆయన సేవలను, పోరాట స్ఫూర్తిని, సమాజానికి ఆయన అందించిన స్ఫూర్తిదాయక వారసత్వాన్ని స్మరించుకునేందుకు ఒక ముఖ్యమైన సందర్భమని వారు పేర్కొన్నారు. సాయన్న ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన జీవిత ప్రస్థానం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా సాయన్నకు ఘన నివాళులర్పిస్తూ, ఆయన జయంతిని గౌరవప్రదంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ నీరుటి హైమా లక్ష్మీనారాయణ అడిషనల్ కలెక్టర్.బీసీ వెల్ఫేర్ అధికారి సృజన ,వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి, ముదిరాజు 17 మండలాల నాయకులు, రాష్ట్ర నాయకులు, ముదిరాజ్ కుటుంబ సభ్యులు , తదితరులు ముఖ్యులు, పాత్రికేయ మిత్రులు, పాల్గొన్నారు

దార్ల రామకృష్ణ పార్థివదేహానికి ఘన నివాళులు

అర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్



లోకల్ గైడ్ అక్టోబర్ 22 మహబూబాబాద్ : మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో దార్ల రామకృష్ణ పార్థివదేహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం దార్ల రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఎలాంటి అధైర్యానికి గురికావద్దని భరోసా కల్పించారు. మీ కుటుంబానికి ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ, అండగా నిలుస్తాయి. మీకు ఎలాంటి అవసరం వచ్చినా మా వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం" అని జ్యోతి రమేష్ నాయక్ గారు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో నాలుగవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

షాద్ నగర్ లో ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

నివాళులర్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

(లోకల్ గైడ్ షాద్ నగర్) : ప్రజావీరుడు,తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని సాయన్న విగ్రహానికి పూలమాల వేసి,నాటి నిరంకుశ పాలనలో భూస్వాములు,పెత్తందారుల దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలిచిన సాయన్న ధైర్యసాహసాలను కొనియాడారు.పేదల ఆకలి తీర్చిన మానవతావాది సాయన్న అని ప్రశంసించారు.పాలమూరు గడ్డపై రగిలిన ఆయన పోరాట జీవితం జానపదుల గుండెల్లో నేటికీ సజీవంగా ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం సాయన్న చేసిన పోరాటాలను, ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,మాజీ కౌన్సిలర్స్ కానుగు అనంతయ్య,చింటూ ప్రతాప్ రెడ్డి, నందకిషోర్,చిన్న యాదగిరి,పాలమాకుల చెన్నయ్య,ముదిరాజ్ సంఘం నాయకులు మంగ వెంకటేష్,అంచె రాములు,అందె పైలయ్య, చెట్ల వెంకటేష్,మేకల వెంకటేష్, బాలరాజ్,దినేష్ సాగర్,మంగ మధు,మల్లేష్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి మండల సర్పంచుల సమస్యలపై రంజిత్ పోరుబాట!

కారేపల్లి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ.. ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను కలిసి సమస్యల పరిష్కారానికి వినతి



కారేపల్లి, అక్టోబర్ 22(లోకల్ గైడ్ న్యూస్) : మండలంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కారేపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ చొరవ చూపుతున్నారు. గ్రామాల అవసరాలను గుర్తించి, అభివృద్ధి పనులు సాధించేందుకు నేరుగా ఎమ్మెల్యే స్థాయిలో ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇందులో భాగంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను కలిసి కారేపల్లి మండలానికి అదనపు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడంతో పాటు ప్రతి గ్రామపంచాయతీకి అభివృద్ధి పనులు మంజూరు చేయాలని కోరారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్, ఉపాధ్యక్షుడు, రేగులగూడెం సర్పంచ్ వీసాం మోతి వీరస్వామితో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి గ్రామపంచాయతీకి సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్ లేదా అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

రంజిత్ వినతికి ఎమ్మెల్యే సానుకూల స్పందన

కారేపల్లి మండలంలోని ప్రతి గ్రామపంచాయతీకి రూ. 10 లక్షల విలువైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశించినట్లు తెలిపారు. సర్పంచుల తరఫున రంజిత్ కుమార్ చేసిన విజ్ఞప్తికి సానుకూల స్పందన లభించడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు మార్గం సుగమమయ్యే అవకాశం ఏర్పడింది.

సర్పంచులను అప్రమత్తం చేసిన రంజిత్

ఎమ్మెల్యే ఆదేశాల నేపథ్యంలో రంజిత్ కుమార్ మండలంలోని సర్పంచులకు కీలక సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో కొత్తగా నిర్మించాల్సిన సీసీ రోడ్లను గుర్తించి, వాటి కొలతలు, పూర్తి వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. ఆ వివరాలను తనకు వాట్సాప్ ద్వారా పంపించాలని సూచించారు. ప్రతిపాదనల రూపకల్పనలో జాప్యం లేకుండా సర్పంచులందరూ చొరవ తీసుకోవాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించడం నుంచి ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం, సర్పంచులను సమన్వయం చేయడం వరకు రంజిత్ కుమార్ చొరవ తీసుకోవడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ప్రతి గ్రామపంచాయతీకి అవసరమైన అభివృద్ధి పనులు మంజూరయ్యేలా సమష్టిగా కృషి చేయాలని ఆయన సర్పంచులకు పిలుపునిచ్చారు.

జిల్లా అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యాలతో పనిచేయాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

ఆరు నెలల్లో స్వల్పకాలిక లక్ష్యాలు

100 శాతం పూర్తి చేయాలి

విద్య, వైద్యం, నైపుణ్య శిక్షణ,

పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెంచాలి

అన్ని శాఖల అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించి పలు సూచనలు చేసిన కలెక్టర్



ఖమ్మం, అక్టోబర్- 22: లోకల్ గైడ్ : జిల్లా అభివృద్ధి కోసం అన్ని శాఖలు స్పష్టమైన లక్ష్యాలతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత శాఖల అధికారులు ఇప్పటికే రూపొందించిన జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ ప్రణాళికలను వివరించగా, వాటిని పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ ప్రతి శాఖ స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలని తెలిపారు. స్వల్పకాలిక లక్ష్యాలను ఆరు నెలల్లోగా వంద శాతం సాధించేలా, మధ్యకాలిక లక్ష్యాలను ఆరు నుంచి పన్నెండు నెలల్లో, దీర్ఘకాలిక లక్ష్యాలను పన్నెండు నుంచి ఇరవై నాలుగు నెలల్లో సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి నెలా లక్ష్యాల సాధనలో పురోగతిని సమీక్షించాలని, నిర్దేశిత నమూనాలో పూర్తి వివరాలతో ప్రణాళికలను సవరించి తిరిగి సమర్పించాలని ఆదేశించారు. అత్యంత ముఖ్యమైన పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల ప్రణాళికలకు ప్రాథమిక కార్యాచరణ నమూనా సిద్ధమైన తర్వాత ప్రతి రంగానికి అవసరమైన కన్సల్టెన్సీ సేవలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

వైద్య సేవలు మెరుగుపడాలి:

జిల్లాలో శిశు మరణాల రేటు మాతృ మరణాల రేటు తగ్గించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. గర్భిణుల నమోదు వంద శాతం పూర్తి చేయడంతో పాటు ప్రసవాల వివరాలు, గర్భిణుల ఆరోగ్య పరిస్థితి, టీకాల కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.వైద్య సేవల మెరుగుదలకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇప్పటికే అమలులో ఉన్న విధానాలను క్షేత్రస్థాయిలో ఎలా పర్యవేక్షిస్తున్నారో నిర్దేశిత నమూనాలో వివరాలు సమర్పించాలని తెలిపారు. సిజేరియన్ ప్రసవాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, పీసీపీఎన్‌డీటీ) చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు. పిల్లల్లో తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ పోషకాహార లోపం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో పిల్లల్లో పోషకాహార లోపానికి గల కారణాలను గుర్తించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ప్రతి అంశంపై లక్ష్యాలు, అమలు విధానం, పర్యవేక్షణ వివరాలను నిర్దేశిత నమూనాలో సమర్పించాలని ఆదేశించారు.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి:

ప్రతి పాఠశాల ప్రస్తుత రేటింగ్‌ను పరిగణనలోకి తీసుకొని విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను మెరుగుపరచాలని తెలిపారు. పాఠశాలల వారీగా సాధించాల్సిన లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించి, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.



యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు పెంచాలి:

యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ యూనివర్సిటీ, వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పరిశ్రమలు, మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న నైపుణ్యాల డిమాండ్‌కు అనుగుణంగా శిక్షణ కోర్సులు రూపొందించాలని సూచించారు. నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్లో ఎక్కువ మంది యువత పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, శిక్షణ పొందుతున్న యువత వివరాలు, శిక్షణ పురోగతి, సాధించిన ఫలితాలపై ప్రత్యేక రికార్డు నిర్వహించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వసతి విద్యాసంస్థల్లో త్రాగునీటి పరిస్థితిపై వారంలో నివేదిక ఇవ్వాలి:

జిల్లాలోని అన్ని వసతి విద్యాసంస్థల్లో త్రాగునీటి సదుపాయాల పరిస్థితిని వచ్చే వారం రోజుల్లోగా సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

పరిశ్రమలు, మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి:

జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులు, ఉత్పత్తులు, పారిశ్రామిక అవకాశాలను పరిగణనలోకి తీసుకొని పరిశ్రమల అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. పెద్ద, మెగా పరిశ్రమల స్థాపనకు అవకాశాలను గుర్తించడంతో పాటు చిన్న, మధ్య తరహా పరిశ్రమల పరిధిలో వ్యవసాయ ఆధారిత ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో మిర్చి ఉత్పత్తి అధికంగా ఉన్నప్పటికీ, దానికి అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లు తక్కువగా ఉన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మిర్చి ప్రాసెసింగ్‌తో పాటు ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రతిపాదిత ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా ఎంతమందికి ఉపాధి లభిస్తుంది, ఎంత ఆర్థిక విలువ సృష్టించ వచ్చు అనే వివరాలతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సమర్పించాలని ఆదేశించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఆన్‌లైన్ సేవలు పెంచాలి:

ప్రభుత్వ కార్యాలయాల్లో హాజరు సహా సంబంధిత పరిపాలనా ప్రక్రియలను ఆన్‌లైన్‌లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ శాఖల పనితీరు, లక్ష్యాల సాధన, సేవల పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు డ్యాష్‌బోర్డు అభివృద్ధి చేయాలని తెలిపారు. దీనికి అవసరమైన సమాచారాన్ని ముందుగానే గుర్తించి, సంబంధిత శాఖల నుంచి వివరాల సేకరణకు తగిన విధానం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పట్టణాల్లో మౌళిక సదుపాయాలు మెరుగుపరచాలి:

పట్టణ ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాల పనితీరు మెరుగుపరచడంతో పాటు త్రాగునీటి సరఫరా, ఫుట్‌పాత్‌లు, పారిశుధ్య సదుపాయాలను మెరుగు పరచాలని కలెక్టర్ తెలిపారు. పట్టణాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమగ్ర పట్టణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జనాభా పెరుగుదల, పట్టణాలు, నగరాల విస్తరణ, కొత్త కాలనీల ఏర్పాటు, భవన నిర్మాణాల అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేపట్టాలని ఆదేశించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందించాలి:


ప్రతి ప్రభుత్వ కార్యాలయం నుంచి ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. వివిధ సేవల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తగ్గించి, సేవలను వేగంగా అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి సేవకు సంబంధించి తీసుకునే సమయం, సేవల పంపిణీలో మెరుగుదల వంటి అంశాలపై స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచించారు.అన్ని శాఖలు తమ ప్రణాళికలను సూచనలకు అనుగుణంగా సవరించి, నిర్దేశిత నమూనాలో తిరిగి సమర్పించాలని ఆదేశించారు. ప్రతి నెలా లక్ష్యాల సాధనను సమీక్షిస్తూ, జిల్లా అభివృద్ధి ప్రణాళికలను ఫలితాల ఆధారంగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సిపిఓ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం

(లోకల్ గైడ్ షాద్ నగర్) : జిల్లేడు చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పిట్టల రమేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రూ.15,000 ఆర్థిక సాయం అందించారు. మాజీ ఎమ్మెల్యే తరఫున స్థానిక బీఆర్ఎస్ నాయకులు పిట్టల చెన్నయ్యకు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రమేష్ కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలిచేందుకు ఈ సహాయం అందించినట్లు తెలిపారు. పిట్టల రమేష్ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుమలత వెంకట్రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు జహంగీర్, వార్డు సభ్యులు సత్యం గౌడ్, శేఖర్, నాయకులు జుట్టు సత్తయ్య, ఆనంద్ గౌడ్, రాములు, మురళీ, డీలర్ యాదయ్య, బాలయ్య, మొగులయ్య, నరేష్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ, సుస్థిర వ్యవసాయంతో ఉద్గారాలను తగ్గించొచ్చు

ఆతిథ్య ఉపన్యాసంలో ఈడీఎఫ్ ముఖ్య సలహాదారు హిషామ్ ముండోల్



హైదరాబాద్, అక్టోబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అటవీ సంరక్షణ, సుస్థిర వ్యవసాయం, పునరుత్పాదక ఇంధన విస్తరణ, ఇంధన సామర్థ్యం మెరుగుదల ద్వారా 2070 నాటికి నికర సున్నా ఉద్గారాల లక్ష్యాన్ని భారత్ సాధించగలదని పర్యావరణ రక్షణ నిధి (ఈడీఎఫ్) భారతదేశంలో ముఖ్య సలహాదారు హిషామ్ ముండోల్ అన్నారు. గీతం, హైదరాబాద్‌లోని కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి)లో 'ఉమ్మడి సుస్థిర శ్రేయస్సుకు ఒక భారతీయ మార్గం' అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. సుస్థిర జీవనోపాధులు, వాతావరణ కార్యాచరణ, బాధ్యతాయుతమైన వ్యాపార పద్ధతులు, సమ్మిళిత ఆర్థిక వృద్ధిపై ముండోల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైన్స్, ఆర్థిక శాస్త్రం, వాతావరణ పరిష్కారాల సమన్వయంలో ఈడీఎఫ్ చేస్తున్న కృషిని వివరించారు. మీథేన్‌శాట్ ఉపగ్రహ మిషన్ సహా వినూత్న పర్యావరణ కార్యక్రమాల్లో ఈడీఎఫ్ పాత్రను ప్రస్తావించారు. భారత్ 2070 నాటికి నికర సున్నా ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవాలంటే పునరుత్పాదక ఇంధన నిల్వ సవాళ్ల పరిష్కారం, ఎరువుల వినియోగం మెరుగుదల, పశువుల దాణా పద్ధతుల ద్వారా మీథేన్ ఉద్గారాల తగ్గింపు అవసరమని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌ను ఉదాహరణగా చూపుతూ, వ్యర్థాలను మూలం వద్దే వేరు చేయడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. వాతావరణ విధానం, సుస్థిర అభివృద్ధి, మార్కెట్లు, సాంకేతికత పాత్రపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు హిషామ్ ముండోల్ సమాధానమిచ్చారు. వాతావరణ పరిష్కారాలు, మార్కెట్ ఆధారిత యంత్రాంగాలు, వాతావరణ సాంకేతికత ద్వారా సుస్థిర శ్రేయస్సుపై దృష్టి సారిస్తూ ఆయన భారతదేశంలో ఈడీఎఫ్ వ్యూహానికి నాయకత్వం వహిస్తున్నారు. చిల్డ్రన్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ఫౌండేషన్, భారతదేశ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, వికీమీడియా ఫౌండేషన్లలోనూ ఆయన నాయకత్వ పాత్రలు పోషించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటప్రి రెండెక్కి

కేటీఆర్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన..

మారబోయిన రవి యాదవ్

-విజయదశమి పర్వదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా భేటీ



శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ దసరా పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసంలో జరిగిన ఈ భేటీలో మారబోయిన రవి యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొద్దిసేపు వివిధ అంశాలపై స్నేహపూర్వకంగా మాట్లాడుకున్నారు. విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని రవి యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికీ దసరా పండుగ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో విజయదశమి కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తుందని ఈ సందర్భంగా రవి యాదవ్ అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రవి యాదవ్‌కు అభినందనలు తెలిపారు.

వెట్టి చాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

వెట్టి చాకిరి నిర్మూలనపై వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం కలెక్టరేట్ నందు అసంఘటిత రంగ కార్మికులకు

అవగాహన కల్పించే ప్రచార రథం జెండా

ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, అక్టోబర్- 22: లోకల్ గైడ్ : సమాజంలో అనాదిగా కొనసాగుతున్న వెట్టి చాకిరి, బానిసత్వం వంటి దురాచారాలను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ పిలుపునిచ్చారు. వెట్టి చాకిరి నిర్మూలనపై కార్మిక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్‌ను గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం అసంఘటిత రంగ కార్మికులకు వెట్టి చాకిరి నిర్మూలన, కార్మిక హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, వెట్టి చాకిరి అనేది మానవ హక్కులకు, వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించే అమానవీయ విధానమని, సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవప్రదంగా జీవించే హక్కు ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్మికులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా బలవంతంగా పనులు చేయించడం, శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వకుండా పనిచేయించుకోవడం వంటి అన్యాయాలకు పాల్పడితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెట్టి చాకిరి నిర్మూలనకు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రచార కార్యక్రమం ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు వెట్టి చాకిరి నిర్మూలన, కార్మికుల హక్కులు, అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలపై అవగాహన కల్పించనున్నారు. ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీలతో పాటు వెట్టిచాకిరీ చోటుచేసుకునే అవకాశం ఉన్న ఇతర పని ప్రదేశాల్లోని అసంఘటిత, ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న కార్మికరంగాలపై ఈ ప్రచారం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని, సమాజంలో వెట్టి చాకిరికి తావులేకుండా, ప్రతి కార్మికుడు స్వేచ్ఛగా, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎం. కోటేశ్వరులు, జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ పి. కృష్ణవేణి, సహాయ కార్మిక అధికారి ఓ. రమేష్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఐఎహెచ్) భాస్కర్, జిల్లా బాలల సంక్షేమ కమిటీ (జజెజ) సభ్యులు లక్ష్మయ్య, ఎఐడి ఎస్జీఓ శ్రీనివాస్, గజ్వేల్ కళాబృందానికి చెందిన వంశీ, రాధా, ప్రతాప్, వేణు, లత, సునీల్, బాబు తదితరులు పాల్గొన్నారు.

గీతంలో సినీవారం 2026 ప్రారంభం

విద్యార్థుల సృజనాత్మకత, సినిమా నిర్మాణ నైపుణ్యాల అభివృద్ధికి వేదిక



పఠాన్ చేరు, అక్టోబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సినీవారం 2026 రెండు రోజుల కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మీసేవ సహకారంతో గీతం విద్యార్థి విభాగం జి-స్టూడియో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థుల సృజనాత్మకత, సినిమా నిర్మాణ నైపుణ్యాలను పెంపొందించేలా కార్యశాలలు, సినిమా ప్రదర్శనలు, ఫోటోగ్రఫీ ప్రదర్శనలు, గేమ్స్, ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సినీ పరిశ్రమ నిపుణులు, ఔత్సాహిక చిత్ర నిర్మాతలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి సినిమాకు సంబంధించిన వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఫ్యూజిఫిల్మ్ఎక్స్ ఇండియా సౌహార్ద్ర రాయబారి బాబ్జీ చౌదరి ఫోటోగ్రఫీ ప్రదర్శనను సందర్శించి విద్యార్థుల ఎంట్రీలను పరిశీలించారు. డైరెక్టర్ నిఖిల్ నాదెళ్ల కార్యశాలను నిర్వహించారు. స్టార్ స్విచ్, బ్రెయిన్ ఇన్ ఎ కప్, ఫిస్ట్ అండ్ ఫింగర్స్, కప్ ఇట్, పోలరాయిడ్ ఫోటో బూత్ వంటి గేమ్ స్టాల్స్ విద్యార్థులను ఆకట్టుకున్నాయి. రెండో రోజు గురువారం స్టోరీబోర్డింగ్ పోటీతో పాటు డాక్యుమెంటరీ ఫోటోగ్రాఫర్ కిషోర్ కృష్ణమూర్తి నిర్వహించే 'మీ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని డాక్యుమెంట్ చేయడం' కార్యక్రమం, సంగీత స్వరకర్త తమన్తో ముఖాముఖి నిర్వహించనున్నారు. షార్ట్ ఫిల్మ్ పోటీకి చిత్ర నిర్మాత కృష్ణ చైతన్య అతిథిగా హాజరుకానున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ పరిశ్రమ నిపుణులతో సంభాషించి తమ సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. సినీవారం 2026 ద్వారా గీతం హైదరాబాద్ విద్యార్థులకు సినిమా రంగాన్ని అన్వేషించేందుకు, సృజనాత్మకతతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు వేదికను అందిస్తోంది.

నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ తరగతులు.



రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్): బీసీ ఎస్సీ ఎస్టీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చైతన్య వేదిక అధ్యక్షురాలు కేసు జాత ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వయసు గల నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ లో మూడు నెలలపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అనుభులైన శిక్షకులచే ఈ శిక్షణ ఇవ్వనున్నారని వెల్లడించారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే శిక్షణ తరగతుల్లో నేర్చుకొనే ఆసక్తి గల నిరుద్యోగ మహిళలు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులను కాటేదాన్ బాబుల్ రెడ్డి నగర్ లోని బీసీ ఎస్టీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ దేవాలయం సమీపంలో గల కార్యాలయంలో నిర్వహిస్తారన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు 984 8386491, 7842437240 లలో సంప్రదించాలని ఆమె సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టి చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఉచితంగా నిరుద్యోగ మహిళలకు అందించే వి శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పేదల పక్షాన నిలిచి పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న....

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

కలెక్టరేట్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు





ఖమ్మం, అక్టోబర్ - 22: లోకల్ గైడ్ బ్యూరో: పేద ప్రజల పక్షాన నిలిచి, అణగారిన వర్గాల కోసం పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం పండుగ సాయన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లాకలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ ప్రజలను దోపిడీ చేస్తున్న భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. పండుగ సాయన్న కేవలం సంపన్నుల నుంచి ఆస్తులను తీసుకొని పేదలకు పంచి పెట్టడానికే పరిమితం కాకుండా, ఆనాటి పాలనలోని అధికార వ్యవస్థను ప్రశ్నించి, అధికారులను ఎదిరించారని తెలిపారు. తనదైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రయత్నించారని వివరించారు. ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, అధికారులు, కుల సంఘ నాయకులు ములకలపల్లి సంగమేశ్వర రావు, పిట్టల వెంకట నరసయ్య, రావుల హనుమంతరావు, అనంత రాములు, బైరు హరినాధ బాబు, లింగబోయిన లక్ష్మణ్, పిట్టల నాగేశ్వరరావు ముదిరాజ్, గోల్కొండ అంజయ్య, కొప్పెర జానకి రామయ్య, పొన్నెబొయిన స్వామి, సుంకర శ్రీనివాసరావు, నార్ల శేషయ్య, మామిడి వెంకటేశ్వర్లు, మేదారం వెంకటేశ్వర్లు, కొప్పెర ఉపేందర్, పొదగంటి రాంబాబు, మేకల సుగుణరావు, భద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి రూ.20 లక్షల ఎల్వోసీ..

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భరోసా!

వినికిడి లోపంతో బాధపడుతున్న చిన్నారికి అండగా వైరా

ఎమ్మెల్యే.. కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సకు ప్రత్యేక చొరవ



కారేపల్లి, అక్టోబర్ 22 (లోకల్ గైడ్ న్యూస్): ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబానికి అండగా నిలిచి, వినికిడి లోపంతో బాధపడుతున్న చిన్నారికి మెరుగైన వైద్యం అందించేందుకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. చిన్నారి శస్త్రచికిత్స కోసం రూ.20 లక్షల ఎల్వోసీ మంజూరుకు కృషి చేసి, బాధిత కుటుంబానికి వైద్య భరోసా కల్పించారు.

చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ

కారేపల్లి మండల కేంద్రానికి చెందిన చింతల సందీప్ కుమార్తె చింతల విశిక వెన్నెల పుట్టుకతోనే వినికిడి లోపంతో బాధపడుతోంది. తమ బిడ్డకు మెరుగైన వైద్యం అందించాలనే ఆశతో తల్లిదండ్రులు ఇప్పటికే తమ ఆర్థిక స్థోమతకు మించి ఖర్చు చేసి పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. చిన్నారికి కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించడంతో, భారీ ఖర్చును భరించడం కుటుంబానికి కష్టంగా మారింది.ఈ పరిస్థితిని గుర్తించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ చూపారు. చిన్నారికి అవసరమైన శస్త్రచికిత్స కోసం రూ.20 లక్షల ఎల్వోసీ మంజూరుకు కృషి చేశారు. ఈ మేరకు గురువారం వైరాలోని తన క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు ఎల్వోసీ లేఖను అందజేశారు.

చిన్నారి భవిష్యత్తుకు వైద్య భరోసా

చిన్నారికి మెరుగైన వైద్యం అందించి, వినికిడి సామర్థ్యం పెంపొందేలా అవసరమైన చికిత్స చేయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. శస్త్రచికిత్స అనంతరం చిన్నారిని జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా బిడ్డకు అవసరమైన వైద్యం అందించలేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబానికి ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చింది.

ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు

తమ కుమార్తె వైద్యానికి రూ.20 లక్షల ఎల్వోసీ మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు చింతల సందీప్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమ బిడ్డకు మెరుగైన వైద్యం అందించేందుకు సహకరించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఫౌండర్ చైర్మన్ పోలా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

దసరా రోజున శమీ పూజ..

5 వందల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ



శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ హుడా కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజూ ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, కుంకుమ పూజలు, బతుకమ్మ, హోమం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక శమీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి సుమారు 5 వందల మంది భక్తులకు దర్శనమిచ్చి భక్తులను అనుగ్రహించారు. అనంతరం పోలా సాయిబాబు దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ పోలా కోటేశ్వరరావు, వాణి దంపతులు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించిన అభిషేకం, కుంకుమ పూజ, బతుకమ్మ, హోమం, శమీ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో దేవాలయ సభ్యులు ఉషారాణి, శ్రీకాంత్, వినయ్, మారం వెంకట్, రాము, కట్కూరి శ్రీనివాస్‌తో పాటు శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన ఆర్యవైశ్య సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీలకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి

విలేకరుల సమావేశంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొదిల సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి యలమందల జగదీష్



ఖమ్మం, అక్టోబర్ 22: లోకల్ గైడ్ : ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గవర్నర్ కోటాలో డాక్టర్ లోకేష్ యాదవ్ ఇవ్వాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొదిల సతీష్ యాదవ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనూ , ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం నాయకుడు నుండి రాష్ట్ర అధికార ప్రతినిధి గా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడిన లోకేష్ యాదవ్, నాయి బ్రాహ్మణ బిడ్డ జంపాల రాజేష్ లకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోతే తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, రాజ్యసభ, మంత్రి పదవి కూడా ఒక్క బీసీకి కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల జనాభా శాతం ఎక్కువగా ఉన్నా చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం కరువైందని పేర్కొన్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీలకు న్యాయం చేయాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఉద్యమానికి శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలలో నాయి బ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల వీరబాబు, పగడాల హనుమంతరావు, రాగం కోటి, నాగరాజు, వినయ్, వంశి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం, భద్రత లేని జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల జీవితాలు...





లోకల్ గైడ్ అక్టోబర్ 22 మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆరోగ్యం, భద్రత లేని జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల జీవితాలు – హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అశోక్ పరికిపండ్ల. సమాజ ఆరోగ్యాన్ని పరిరక్షించే సిబ్బంది 20 సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేస్తున్నారని హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ మిషన్ (చీనీవీ) విభాగంలో గత 20 సంవత్సరాలకు పైగా 78 క్యాడర్లలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆరోగ్యం, భద్రత లేని జీవితాలు గడుపుతున్నారని, కనీసం మహిళా సిబ్బందికి వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని అన్నారు. జిల్లా కేంద్రంలోని వీ-హా ఆఫీస్ సెంటర్ లో గత 10 రోజులుగా చీనీవీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి ఆయన సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ...

– క్యాడర్ ఫిక్సేషన్ చేసి 100% శాలరీ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, – ఎటువంటి ఆర్థిక భారం పడకుండానే చీనీవీ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసే అవకాశం ఉన్నా, వెట్టి చాకిరి చేయించుకోవడం శోచనీయమని – ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలను 31% నుండి 70% కి పెంచడంలో, మాతా శిశు మరణాల రేటును 19కి, శిశు మరణాలను 15% నుండి 5% కి తగ్గించడంలో చీనీవీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని హిమాచల్ ప్రదేశ్, హర్యానా, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, పంజాబ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో క్రమబద్ధీకరణ చేసి భద్రత కల్పించారని, కానీ ధనిక రాష్ట్రమైన తెలంగాణలో చలనం లేదని విమర్శించారు. చీనీవీ జేఏసీ చేపట్టే అన్ని ఆందోళనలకు తన సంపూర్ణ మద్దతు, సంఘీభావం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీనీవీ నాయకులు ఉమాకర్, శ్రీకాంత్, రాజకుమార్, తార, సుమలత, రమ్య, రాజేశ్వరి, పవన్, వెంకట్, సరిత, లలిత, అరుణ, విజయ్ కుమారి, వనిత, రజిత, మరియమ్మ, పద్మా బాయ్, అరుణ, జ్యోతి, కటాక్షమి, శివరాణి తదితరులు పాల్గొన్నారు.

26 న జిల్లా స్థాయి క్రీడలు

నారాయణపేట అక్టోబర్ 22 : తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఆదేశాల మేరకు, ఈ నెల 26 న నారాయణపేట జిల్లా స్థాయి అండర్ 14,17 సంవత్సరాల లోపు బాల బాలికలకు చెస్, అథ్లెటిక్స్ క్రీడా పోటీలు నిర్వహిస్తు న్నామని నారాయణపేట జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ జి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో క్రీడా ప్రతిభ ను చాటిన క్రీడాకారులను ఎంపిక చేసి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు పంపుతా మని, ఆసక్తిగల బాలబా లికలు బోనో ఫైడ్ ,ఆధార కార్డు ,బెన్ట్ మేమో పత్రాల ను వెంట తీసుకొని ఉద యం 9 గంటల వరకు రిపోర్ట్ చేయవలెనని తెలిపారు.

ఘనంగా పండుగ సాయన్న జయంతి... పండ్ల పంపిణీ



నారాయణపేట, అక్టోబర్ : తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండగ సాయ న్న 174వ జయంతి వేడుక లను నారాయణపేట పట్టణంలోని సత్యనారా యణ చౌరస్తాలో ఘనంగా నిర్వహించింది పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా డాక్టర్ కాక ర్ల భీమయ్య మాట్లాడుతూ ఆయన సేవలను స్మరించు కుంటూ జయంతి వేడుకల ను నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రభు త్వం పండగ సాయన్న జయంతి వేడుకలను అధి కారికంగా నిర్వహించడం హర్షణీయమని అన్నారు. పండగ సాయన్న చరిత్రను, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజే యడానికి ప్రభుత్వ ఆధ్వ ర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం ఎంతో ప్రాధాన్యమని పేర్కొన్నారు. సమాజంలో పండగ సాయ న్నకు ఉన్న గుర్తింపును మరింత విస్తృతం చేయడం తో పాటు ఆయన జీవిత విశేషాలను ప్రజలకు తెలి యజేయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదప డతాయని అభిప్రాయ పడ్డారు. అనంతరం నిరుపే దలకు పండ్ల పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు యువకులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండ్లి

27,28 న పి ఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీలు

డి ఈ ఓ గోవిందరాజు

నారాయణపేట, అక్టోబర్ 22 : నారాయణపేట జిల్లాలోని పీఎం శ్రీ పాఠశా లల విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఈ నెల 27, 28 తేదీల్లో నారాయణపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదా నంలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి గోవింద్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, శారీరక దృఢత్వం, జట్టుగా పనిచేసే నైపుణ్యా లు, ఆరోగ్యకరమైన పోటీత త్వాన్ని పెంపొందించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.అక్టోబర్ 27న బాలుర ఖో-ఖో, బాలికల ఖో-ఖో, బాలుర వాలీబాల్ పోటీలు నిర్వహించను న్నారు. ఖో-ఖో బాలుర, బాలికల జట్లలో ఎనిమిది మంది చొప్పున, వాలీబాల్ బాలుర జట్టులో ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొం టారు.అక్టోబర్ 28న బాలుర కబడ్డీ, బాలికల కబడ్డీ, బాలికల వాలీబాల్ పోటీలు నిర్వహించను న్నారనీ తెలిపారు. ఈ మూడు విభాగాల్లోనూ ఒక్కో జట్టుకు ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొ నేలా ఏర్పాట్లు చేయాలనీ సూచించారు.సంబంధిత పి ఎం శ్రీ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు విద్యార్థుల ను ముందుగానే ఎంపిక చేసి, తగిన సాధన కల్పిం చాలి. నిర్ణీత తేదీల్లో విద్యా ర్థులు క్రీడా దుస్తులు, అవస రమైన సామగ్రితో పోటీలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా ర్థుల భద్రత, క్రమశిక్షణ, సమయపాలనకు ప్రాధా న్యం ఇవ్వాలన్నారు.ఈ క్రీడా పోటీల నిర్వహణకు ఎస్ జి ఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డికార్యక్రమ సమన్వయకర్తగా వ్యవ హరిస్తారనీ తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో వ్యవహ రించి, క్రీడా పోటీల విజయవంతం చేయాలని కోరారు.

కొనసాగుతున్న లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట అక్టోబర్ 22 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా గురు వారం నాటికి 113 రోజుల కు చేరింది.ఈ రోజు పుట్ పాక్ నిఖిల్ గౌడ్ అన్నదా నం స్పాన్సర్ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారా యణ స్వామి చౌరస్త వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాపన్ పల్లిలో ఘనంగా పండుగ సాయన్న జయం తి వేడుకలు



నారాయణపేట అక్టోబర్ 22 : బహుజన బంధువు, తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్నకు దామరగిద్ద మండలం బాపన్ పల్లిలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ పండుగ సాయన్న సేవలను స్మరించుకుంటూ ఆయనకు నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లా డుతూ, పండుగ సాయన్న పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన ధైర్యసా హసాలు కలిగిన నాయకు డని పేర్కొన్నారు. అన్యా యాన్ని ఎదిరిస్తూ పేద ప్రజ లకు అండగా నిలిచిన ఆయన ప్రజల హృదయా ల్లో చిరస్థాయిగా నిలిచిపో యారని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శప్రాయ మని, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీటీసీ శేఖర్, బొడ్డు నర్సిములు, గవినోళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షులు నర్సిములు, వార్డు సభ్యులు మెట్టు నర్సింహా, ఉదయ్ కుమార్, అంజప్ప, చిన్నగారి అంజప్ప, ఎరుకలి రాములు, యాదగిరి, సంతోష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మజీద్ బండ లో ఘనంగా మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరై అనిల్ కుమార్ యాదవ్‌ను ఆశీర్వదించిన.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం మసీద్ బండలోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అనిల్ కుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై మారబోయిన అనిల్ కుమార్ యాదవ్‌ను ఆప్యాయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను ఆశీర్వదిస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ కుటుంబ సభ్యులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అభిమానులు కేక్ కట్ చేయించి, పూలమాలలు, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పలువురు నాయకులు, కార్యకర్తలు, మిత్రులు అనిల్ కుమార్ యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదిన వేడుకలకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు బద్దం కొండల్ రెడ్డి, బేరి రామచందర్ యాదవ్, కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులందరికీ మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి ప్రేమాభిమానాలు, ఆశీస్సులు తనకు మరింత ఉత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. వేడుకలు కుటుంబ సభ్యులు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషుల సందడితో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి.

అన్నప్రసాద కార్యక్రమం

తుల్జా భవానీ మాత భక్తుల కోసం గజానన్ సేవాసదన్ బాయ్స్ యూత్ సభ్యుల ఉదారత



లోకల్ గైడ్/ సంగారెడ్డి : తుల్జా భవానీ మాత దర్శనార్థం కాలినడకన వెళ్లే భక్తుల ఆకలి, దాహార్తిని తీర్చడానికి సదాశివపేట పట్టణానికి చెందిన 'గజానన్ సేవాసదన్ బాయ్స్ యూత్' సభ్యులు ఒక గొప్ప సంకల్పంతో ముందుకు వచ్చారు. తుల్జాపూర్ భవానీ మందిరానికి సుమారు 30 కిలోమీటర్ల దూరంలో శిబిరం (స్థావరం) ఏర్పాటు చేసుకుని, ఐదు రోజుల పాటు భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయనున్నారు. ఈ కార్యక్రమం నిమిత్తం బుధవారం రాత్రి సదాశివపేటలోని శ్రీ దుర్గా భవానీ మందిరం వద్ద నుండి భక్తులు, యూత్ సభ్యులు వాహనాల్లో బయలుదేరారు. శాస్త్రోక్తంగా వాహన పూజ -- జై భవానీ నినాదాలతో ప్రయాణం ప్రారంభం ఈ కార్యక్రమానికి సదాశివపేట పట్టణ పురోహితులు సర్వోత్తమ పంతులు గారు విచ్చేసి వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 'జై భవానీ.. జై భవానీ' అనే భక్తినినాదాల మధ్య జెండా ఊపి వాహనాలను ప్రయాణానికి సాగనంపారు. యువతకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి: సర్వోత్తమ పంతులు ఈ సందర్భంగా పురోహితులు సర్వోత్తమ పంతులు మాట్లాడుతూ... సదాశివపేట పట్టణానికి చెందిన గజానన్ సేవాసదన్ బాయ్స్ యూత్ సభ్యులు ఎంతో మంచి సంకల్పంతో కాలినడక భక్తులకు అన్నప్రసాద సేవ అందించడానికి వెళ్లడం అభినందనీయమన్నారు. తుల్జా భవానీ మాత కృపతో ఈ సభ్యులందరికీ ఎల్లప్పుడూ మంచి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని, భవిష్యత్తులో వీరు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజానన్ సేవాసదన్ బాయ్స్ యూత్ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొమరం భీమ్ స్ఫూర్తితో గిరిజన హక్కుల పోరాటం: గుగులోత్ కిషన్ నాయక్



లోకల్ గైడ్ మహబూబాబాద్, అక్టోబర్ 22 : కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీ గిరిజన హక్కుల కోసం ఐక్య పోరాటం చేయాల్సిన అవసరం ఉందని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు, జల్, జంగిల్, జమీన్ పోరాట స్ఫూర్తిదాత కొమరం భీమ్ జయంతి సందర్భంగా దళిత, గిరిజన విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ, గిరిజనుల సంక్షేమం కోసం ఉన్న పీసా చట్టం, 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం, ఐదు, ఆరు షెడ్యూళ్లలోని ప్రత్యేక చట్టాలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అడవిలో ఉన్న ఆదివాసీలను, అక్కడ ఉన్న ఖనిజాల పేరుతో కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడం సరికాదని, అడవి నుండి తరిమివేయడం, నిర్వాసితులుగా చేయడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను వెంటనే ఆపాలని, సర్వ హక్కులు అడవిలో ఉన్న ఆదివాసీలకే చెందుతాయని, వాటిని కాపాడుకోవడానికి కొమరం భీమ్ స్ఫూర్తితో ఐక్య పోరాటానికి అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. .ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న నాయక్,ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చాగంటి ప్రభాకర్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తప్పెట్ల వీరన్న ఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుంపల్లి అనిల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవత్ హేమా నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మంగీలాల్ నాయక్,విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు పోలేపాక వెంకన్న, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు నాయక్, సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ నాయకులు మోతీలాల్ నాయక్, సుమలత,పద్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, తప్పుడు ప్రచా రం చేస్తే కఠిన చర్యలు

ఎస్పి వినీత్



నారాయణపేట అక్టోబర్ 22 : నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్య మాల ద్వారా విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయ డం, తప్పుడు ప్రచారం నిర్వహించడం, కుల, మత, ప్రాంతీయ విభేదాలను ప్రోత్సహించడం, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పోస్టులు చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లాఎస్పీ డాక్టర్ వినీత్ హెచ్చరించా రు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫేస్ బుక్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాల్లో సమాజంలో అశాంతిని సృష్టించేలా, ప్రజల మధ్య విద్వేషాలను పెంచేలా, ఒక వర్గాన్ని కించపరిచేలా ఉన్న పోస్టులు, ఫొటోలు, వీడి యోలను ప్రచారం చేయ డం, ఇతరులకు ఫార్వర్డ్ చేయడం చట్టరీత్యా నేరమ ని తెలిపారు. ముఖ్యంగా, వాటి నిజానిజాలు తెలుసు కోకుండా ఇతరుల నుంచి వచ్చిన పోస్టులను షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయ డం వల్ల చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలను ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాల కోసం వినియోగించుకోవాలని, వ్యక్తిగత దూషణలు, విద్వేషపూరిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలకు వేదిక గా మార్చుకోవద్దని సూచిం చారు. సోషల్ మీడియా గ్రూపుల్లో అభ్యంతరక రమైన, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టు లు వ్యాప్తి చెందకుండా గ్రూప్ అడ్మిన్లు అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. నేర స్వభావాన్ని, సంబంధి త వ్యక్తుల పాత్రను బట్టి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లాలో సామాజిక మాధ్యమాలపై పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిని నిరంతరం పర్యవే క్షించాలని పోలీసు అధికా రులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో ఎలాం టి పోస్టులు పెట్టినా, ఇత రులకు ఫార్వర్డ్ చేసినా బాధ్యతాయుతంగా వ్యవ హరించాలని, సమాజంలో శాంతి, సామరస్యాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించా లని ఎస్పీ కోరారు.

పేదల పాలిట పెన్నిధి పండుగ సాయన్న.

బంట్వారంలో ఘనంగా జయంతి వేడుకలు.
పేదల ఆకలి తీర్చేందుకు జీవితాన్నే
పణంగా పెట్టిన మహనీయుడు.
రజాకార్ల దౌర్జన్యాలను ఎదిరించి పేదల పక్షాన
నిలిచిన పోరాటయోధుడు.



లోకల్ గైడ్/బంట్వారం: పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా, అణగారిన వర్గాల పక్షాన నిలబడి అన్యాయాలను ఎదిరించిన మహనీయుడు పండుగ సాయన్న అని పలువురు నాయకులు కొనియాడారు. బంట్వారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.

పేదల ఆకలి తీర్చేందుకు పోరాటం.

పండుగ సాయన్న బుస్వాముల వద్ద నుంచి ధాన్యాన్ని సేకరించి పేదలకు పంచుతూ, ఆకలితో అలమటించే నిరుపేదల కడుపు నింపేందుకు తన జీవితాన్నే పణంగా పెట్టారని నాయకులు పేర్కొన్నారు. పేదల కష్టాలను తన కష్టాలుగా భావించి, వారి సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన వ్యక్తిగా ఆయనకు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు.

దౌర్జన్యాలకు ఎదురొడ్డి.. పేదల పక్షాన.

రజాకార్ల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరిస్తూ, అణగారిన ప్రజలకు అండగా నిలిచిన పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి మరువలేనిదని అన్నారు. అధికారం, ఆధిపత్యం ముందు తలవంచకుండా పేదల పక్షాన నిలబడిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని నాయకులు పిలుపునిచ్చారు. ఆయన సేవలను భావితరాలకు తెలియజేస్తూ, ఆయన చూపిన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాకం నరసింహులు, పోచారం యాదగిరి, మాజీ సర్పంచ్ బర్మత్‌పల్లి నరసింహులు, నాయకులు చట్నీ రమేష్, ముదిరాజ్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సవరణ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : భూ భారతి,రీ-సర్వే,ఓటరు జాబితా సవరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం నస్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ సంతోష్ కుమార్‌తో కలిసి ఉద్యోగులు,సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు అధికారులు,సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తు,ప్రజలకు అందుబాటులో ఉండాలని,కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలిపారు.సాదా బైనామా,భూ భారతి దరఖాస్తుల పరిశీలన,రీ-సర్వే ప్రక్రియ,ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు.పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని,దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా హాజీపూర్ మండల పరిధిలోని వేంపల్లి గ్రామంలో మండల తహసిల్దార్ పుష్పలతతో కలిసి భూ భారతి,రీ-సర్వే,ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహిస్తు,క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా,సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండలంలోని గుడిపేట గ్రామ రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన వ్యవసాయ మార్కెటింగ్,పత్తి మార్కెటింగ్,మద్దతు ధరలపై అవగాహన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు.రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు,పత్తి విక్రయాలు,మద్దతు ధరలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర మంత్రి పలు సూచనలు చేశారు.రైతులకు ప్రభుత్వ మార్గదర్శకాలు,మార్కెటింగ్ సంబంధిత సమాచారాన్ని చేరవేయాలని అధికారులకు సూచించారు.అనంతరం నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం,భూసారాన్ని పునరుద్ధరించడం,రసాయన ఎరువులు,పురుగుమందుల అధిక వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.రైతులు రసాయన ఎరువులు,పురుగు మందుల వినియోగాన్ని శాస్త్రీయ పద్ధతులలో నియంత్రిస్తు,ప్రకృతి వ్యవసాయం,సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను క్రమంగా అవలంబించేలా ప్రోత్సహించాలని సూచించారు.సాగు ఖర్చులను తగ్గించి,రైతులకు మెరుగైన ఆదాయం వచ్చేలా కృషి చేయవచ్చని తెలిపారు.పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం,భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఆధారంగా ఎరువులను వినియోగించడం,పంట వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.నేల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తు,వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు అందించాలని,స్థిరమైన వ్యవసాయ పద్ధతుల అమలుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

భూ భారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి...

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : భూ రీ-సర్వే,భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు భూ రికార్డుల ప్రక్షాళన,సర్వే ప్రక్రియ అమలు,సర్వే పనులలో పారదర్శకత,ఖచ్చితత్వం తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూ రీసర్వే ప్రక్రియను సమర్థవంతంగా,నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ,తాండూరు మండల తహసిల్దార్ జ్యోత్స్న లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తాండూరు మండల పరిధిలో చేపట్టిన భూ రీ సర్వే పనుల పురోగతి,భూభారతి పథకం క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సమగ్రంగా సమీక్షించారు.రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి,నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని తెలిపారు.రైతులు,ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు భూ రికార్డులకు సంబంధించిన సమస్యలను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిష్కరించాలని తెలిపారు.వ్యవసాయ,రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తు,ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా భూ రీ సర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తు,రైతులకు,ప్రజలకు సత్వర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్షి

రవీంద్ర భారతి పండుగ సాయన్న సభకు తరలిన ముడిరాజులు



నారాయణపేట అక్టోబర్ 22 : తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాబిన్ హుడ్ ముదిరాజ్ ఆణిముత్యం పండుగ సాయన్న జయంతి నీ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో మక్తల్ నియోజక వర్గం నుంచి ముడిరాజులు భారీగా తరలి వెళ్లారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన జయంతి సభకు మక్తల్ నియోజక వర్గం ముదిరాజ్ నాయకు లు హన్మంత్, కోళ్ల వెంక టేష్, కె శ్రీహరి, కే కృష్ణ య్య, పంజాసూర్ ఆంజనే యులు, దండు ఆంజనే యులు,శేఖర్,తయాప్ప,సర్పంచ్ నాగేంద్ర తదితరులు ఉన్నారు

ఆయుష్ శాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ఆయుష్ శాఖ పరిధిలో పొరుగు సేవల పద్ధతిన వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 4మెడికల్ ఆఫీసర్, 1ఫార్మసిస్ట్, 1సైకోసోషల్ కౌన్సిలర్ (సంవత్సరానికి కనీసం 200 సందర్శనలు), 1యోగ ప్రొఫెషనల్, 3మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మెడికల్ ఆఫీసర్ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం,సంస్థ నుండి ఆయుర్వేదం,యునాని,హోమియోపతి,నేచురోపతిలో సంబంధిత విద్యార్హతతో పాటు తప్పనిసరి ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలని,ఫార్మసిస్ట్ పోస్టుకు డి ఫార్మసీ,బి ఫార్మసీ,ఫార్మా డి అర్హతతో పాటు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో నమోదై ఉండాలని,సైకోసోషల్ కౌన్సిలర్ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి సోషల్ వర్క్‌లో మాస్టర్స్ డిగ్రీ కలిగి ఉండాలని,యోగ ప్రొఫెషనల్ పోస్టుకు సంబంధిత విభాగంలో నిర్దేశిత విద్యార్హతతో పాటు నేచురోపతి,యోగిక్ సైన్సెస్‌లో డిప్లొమా అర్హత ఉండాలని మల్టీ పర్పస్ వర్కర్ పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండి,సైకిల్,మోటార్ సైకిల్ నడపగలగాలని తెలిపారు.అర్హులైన అభ్యర్థులు ఈనెల 27వరకు ఉదయం10.30 గంటల నుండి సాయంత్రం 5గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు,కుల ధ్రువీకరణ పత్రం వర్తించే సందర్భంలో ఇతర అవసరమైన పత్రాలు,పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు అందజేయాలని తెలిపారు.అర్హత పరీక్షలో మార్కులు,వెయిటేజీ,రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని,మెరిట్ లిస్ట్ ష్ట్రజూం://ఎఎఎ.ఎఘఅఎష్ట్రవతీఱఘశ్రీ.వశ్రీఘఅస్ట్రుఱఘ.స్ట్రశీఙ.అఅ వెబ్ సైట్ లో ఉంచుతామని తెలిపారు.మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులకు ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన ఈనెల 28న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించినట్లు తెలిపారు.అభ్యర్థులు దరఖాస్తు సమర్పించే ముందు అధికారిక నోటిఫికేషన్‌లోని పూర్తి నిబంధనలు,అర్హతలు,రిజర్వేషన్లు,ఎంపిక విధానాన్ని పరిశీలించాలని తెలిపారు.

కామారెడ్డిలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 22లోకల్ గైడ్ : తెలంగాణలో ధైర్యసాహసాలకు, ప్రజా పోరాటాలకు ప్రతీకగా నిలిచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (xణూజ)లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎప్ప ఉమారాణి శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, సహాయ బీసీ అభివృద్ధి అధికారి మామిండ్ల చక్రధర్ పాల్గొని పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు, ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. పండుగ సాయన్న చరిత్రను భావితరాలకు తెలియజేస్తూ, సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక చైతన్యం పెంపొందించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ నంద రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జల భిక్షపతి ముదిరాజ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కల్ల గంగారాజం ముదిరాజ్, కౌన్సిలర్లు కల్ల గణేష్ ముదిరాజ్, భాను ప్రసాద్ ముదిరాజ్, బీసీ విద్యార్థి జిల్లా అధ్యక్షులు నీలా నాగరాజు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బట్టు విట్టల్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, బహుజన సంఘ నాయకులు కొత్తపల్లి మల్లయ్య, ఒడ్డెర ఎల్లయ్య, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి నాగరాజుతో పాటు నరేష్, పవన్, సునీత, స్వామి, శాంతీష్ తదితరులు పాల్గొన్నారు. పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమం నివాళులర్పణతో విజయవంతంగా ముగిసింది.

ఖమ్మం పాకబండ బజార్లో ఘనంగా దుర్గ మాత శోభ యాత్ర భక్తులు జయ జయ ధ్వనులు,

ఖమ్మం, లోకల్ గైడ్ : నగరంలో పాక బండబజారు బేడ బుడగ జంగాలు కాలనీలు శ్రీ నవదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి నవరాత్రి భాగంగా దుర్గామాత శోభయాత్ర భక్తిశ్రద్ధలతో





నిర్వహించినారు అమ్మవారి నామ స్మరించి భక్తులు కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకుంది , నవరాత్రుల ఉత్సవాలు భాగంగా అమ్మవారి నామస్మరములు భవాని స్వాములతో అన్న ప్రసాదం వితరణ కూడా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కడ వంచిబిక్షపతి ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించగా వైస్ చైర్మన్ వస్త్రం తిరుపతిరావు, సిరిగిరి కృష్ణంరాజు ,సాయి ,మణికంఠ ,చెర్రీ తరుణ్ ,సాయి ,దుర్గ భవాని ,అన్నపూర్ణ, చాముండేశ్వరి ,మారెమ్మ, తదితరులు కమిటీ సభ్యులు పాల్గొని ఉత్సవాలు నిర్వహించడంలో స్వాములు దివ్య నవరాత్రి ఉత్సవాలు భక్తి భావాన్ని ఐక్యతను చాటుతూ కమిటీ చైర్మన్ కడవుంచి బిక్షపతి తెలిపారు, దుర్గ మాత శోభ యాత్రలో పాల్గొన్న , బేడ బుడగ జంగాను కాలనీలో పండుగ వాతావరణం నెలకొల్పింది

నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు సాయన్న

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : పెత్తందారులు,భూస్వాములు,జమీందారీ వ్యవస్థతో పాటు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.గురువారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న జయంతి వేడుకలకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ ప్రజల అణచివేతను ఎదిరించి పోరాడిన ప్రజా వీరుడు అని తెలిపారు.తెలంగాణ ప్రజావీరుడుగా,తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన ఆయన జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.సమాజంలోని పేద ప్రజల కష్టాలను గుర్తించి,వారి సంక్షేమానికి కృషి చేశారని,ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు.సమాజంలోని పేద ప్రజల సంక్షేమానికి తోడ్పడిన ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.మహనీయులు చూపిన మార్గంలో నడుస్తు సమాజంలో సమానత్వం,సేవాభావం,పేదల పట్ల మానవత్వం పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం,వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్,జిల్లా పరిషత్ సిఈఓ గణపతి,జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్,వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది,ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి



'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 22 లోకల్ గైడ్ : వెట్టిచాకిరీ బాధితులు టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 080-69434343ను వినియోగించుకోవాలి వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మికుల హక్కుల పరిరక్షణ, బాధితులకు అందించే సహాయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని గురువారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వెట్టిచాకిరీ నిరోధక చట్టం అమల్లో ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇటువంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. వెట్టిచాకిరీకి సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి, బాధితులను గుర్తించి రక్షించడంతో పాటు వారికి అవసరమైన పునరావాసం, ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికులకు తమ హక్కులపై అవగాహన కల్పించి, వెట్టిచాకిరీ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించే స్వేచ్ఛా రథం ద్వారా అసంఘటిత కార్మికులు, వెట్టిచాకిరీకి గురయ్యే ప్రమాదం ఉన్న వర్గాలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వ్యవసాయం, ఇటుక బట్టీలు, చేపలు, రొయ్యల పెంపకం, గనులు, క్వారీల వంటి రంగాల్లో పనిచేసే కార్మికులకు వెట్టిచాకిరీ దుష్పరిణామాలు, కార్మిక హక్కులు, ఫిర్యాదుల నమోదు విధానాలపై అవగాహన కల్పించనున్నారు.

టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు


వెట్టిచాకిరీకి గురైనవారు లేదా అలాంటి ఘటనల గురించి తెలిసినవారు 080-69434343 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. కరపత్రాలు, ఇతర సమాచార సామగ్రి ద్వారా గ్రామీణ ప్రాంతాలు, పని ప్రదేశాల్లో ఈ హెల్ప్‌లైన్ వివరాలను విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. అప్పులు, ముందస్తు చెల్లింపులు లేదా బలవంతపు ఒత్తిళ్ల కారణంగా వెట్టిచాకిరీలో చిక్కుకున్న కార్మికులకు ప్రభుత్వ సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించనున్నారు.

అధికారుల ప్రతిజ్ఞకార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డాక్టర్ మున్నం శశికుమార్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. వెట్టిచాకిరీ బాధితులను గుర్తించడం, వారిని రక్షించడం, పునరావాసం కల్పించడం, వారికి న్యాయం జరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్, జిల్లా పంచాయతీ అధికారి మురళి, అంతర్జాతీయ న్యాయ సహాయ సంస్థ ప్రతినిధి ఆనంద్ కుమార్‌తో పాటు కార్మిక శాఖ, పోలీసు శాఖ, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, జిల్లా న్యాయ సేవల సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రిలో రోగి మృతి ఘటనపై యాజమాన్యం వివరణ

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై డీజీపీకి ఫిర్యాదు చేయనున్న మెడికవర్

హైదరాబాద్ అక్టోబరు 22 (లోకల్ గైడ్ ప్రతినిధి) : సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో యువ రోగి మృతి ఘటనపై గత రెండు వారాలుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఆసుపత్రి యాజమాన్యం స్పందించింది. ఘటనకు సంబంధించిన వైద్యపరమైన వివరాలను వెల్లడిస్తూ, కొన్ని వేదికల్లో వాస్తవాలకు విరుద్ధమైన సమాచారం ప్రచారం అవుతోందని ఆరోపించింది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ డీజీపీకి వినతిపత్రం అందించనున్నట్లు తెలిపింది.మెడికవర్ హాస్పిటల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కృష్ణ మాట్లాడుతూ, మృతి చెందిన యువ రోగి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యుల బాధను అర్థం చేసుకుంటున్నామని, ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతో వైద్యపరమైన వివరాలను వెల్లడిస్తున్నామని పేర్కొన్నారు. రోగి బయటి దయాగ్నస్టిక్ సెంటర్‌లో చేయించుకున్న సీటీ స్కాన్ నివేదిక ప్రకారం కిడ్నీలో సుమారు 16ఐ17ఐ20 మిల్లీమీటర్ల పరిమాణంలో రాయి ఉన్నట్లు, దాని కారణంగా మూత్ర ప్రవాహానికి అడ్డంకి ఏర్పడి మూత్రపిండంలో వాపు వచ్చినట్లు యాజమాన్యం వివరించింది. సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నట్లుగా రాయి పరిమాణం 1--2 మిల్లీమీటర్లు కాదని స్పష్టం చేసింది.రోగికి స్టెంట్ వేయడం సాధ్యం కాకపోవడంతో సాధారణ అనస్థీషియా కింద పీసీఎన్ఎల్ (పి ఎన్ ఎల్) విధానంలో కిడ్నీ రాయిని తొలగించినట్లు తెలిపింది. శస్త్రచికిత్స అనంతరం రోగిని ఐసీయూకు తరలించగా, ఆ సమయంలో ఆమె స్పృహలోనే ఉన్నారని పేర్కొంది. అయితే, ఆ



తర్వాత రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య గణనీయంగా తగ్గడం, రక్తపోటు పడిపోవడం వంటి సమస్యలు తలెత్తడంతో సెప్సిస్‌పై అనుమానంతో యాంటీబయాటిక్స్ చికిత్సను తీవ్రతరం చేసినట్లు వెల్లడించింది.రోగి పరిస్థితి విషమించడంతో మెడికల్ ఐసీయూకు తరలించి వెంటిలేటర్‌పై చికిత్స అందించినట్లు యాజమాన్యం తెలిపింది. తీవ్రమైన సెప్సిస్, ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గిపోవడంతో మెదడులో సబ్‌అరాక్నాయిడ్ హేమరేజ్ అనే తీవ్రమైన రక్తస్రావం సంభవించిందని, వైద్య బృందం అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ రోగిని కాపాడలేకపోయామని వివరించింది.రోగికి అవసరమైన చికిత్సను సకాలంలో అందించామని, నిర్దేశిత వైద్య విధానాలను అనుసరించామని డాక్టర్ అనిల్ కృష్ణ పేర్కొన్నారు. ఈ ఘటనపై వాస్తవాలకు విరుద్ధంగా ప్రచారం చేస్తూ ఆసుపత్రి ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బాధ్యతాయుతంగా పనిచేసే మీడియా సంస్థలపై తమకు అభ్యంతరం లేదని, వాస్తవాలను వక్రీకరించి ప్రచారం చేయడంపైనే తమ అభ్యంతరమని స్పష్టం చేశారు.ఇదే సమయంలో ఆసుపత్రి యాజమాన్యంపై వస్తున్న ఇతర ఆరోపణలపైనా వివరణ ఇచ్చింది. సహృదయ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ 2011లో స్థాపించబడిందని, మెడికవర్ ఏబీ సంస్థ 2017 నుంచి పెట్టుబడులు పెట్టిందని తెలిపింది. కేకేఆర్‌తో ఇటీవల జరిగిన లావాదేవీకి ముందు మూడు న్యాయ సంస్థల ద్వారా డ్యూ డిలిజెన్స్ నిర్వహించినట్లు వెల్లడించింది. నిరాధార ఆరోపణలు చేసిన వారిపై సివిల్, క్రిమినల్ పరువు నష్టం చర్యలు చేపడుతున్నట్లు పేర్కొంది..రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం తమ ప్రధాన లక్ష్యాలని మెడికవర్ యాజమాన్యం తెలిపింది. కాగా, రోగి మృతి ఘటనపై యాజమాన్యం వెల్లడించిన వివరాలు స్వతంత్ర విచారణ ద్వారా నిర్ధారించాల్సి ఉంది.

ఇబ్రహీంబాద్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

సర్పంచ్ బి.యాదయ్య ఆధ్వర్యంలో వేడుకలు.. పాల్గొన్న గ్రామస్తులు, యువకులు



హన్వాడ, అక్టోబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ గ్రామంలో పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బి.యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, యువకులు, ముదిరాజ్ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న సేవలను, ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. గ్రామ సర్పంచ్ బి.యాదయ్య మాట్లాడుతూ..పండుగ సాయన్న ప్రజల కోసం చేసిన సేవలు, చూపిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఐక్యత, సోదరభావంతో ముందుకు సాగుతూ ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి. యాదయ్యతో పాటు చింతకింది వెంకటయ్య, బి.బాబులు, గ్రామ యువకులు, గ్రామస్తులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండుగ సాయన్నకు ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

దివ్యాంగులు ఆర్థిక బలోపేతమైనప్పుడే నిజమైన అభివృద్ధి.



వైరా, అక్టోబర్ ,22: లోకల్ గైడ్ : మండలం గరికపాడు స్థానిక హై స్కూల్ లో దివ్యాంగులకు ఎనేబుల్ ఇండి సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వ్యాపార నైపుణ్య శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ప్రధానోత్సవం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎస్ ఆర్ డి ఎస్ డైరెక్టర్ గడ్డం రాంబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ వైరా మండలంలో దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్బిఐ డైరెక్టర్ చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ వైరా మండలంలో పది రోజులు దివ్యాంగులకు వ్యాపార నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరిగింది తదనంతరం వీరందరికీ రుణాల కొరకు వారి యొక్క అప్లికేషన్లను బ్యాంకులకు సిఫారస్ చేయడం జరుగుతుంది వారి యొక్క అర్హతలను బట్టి అవకాశం ఉన్నవారికి రుణాలు కూడా లభిస్తాయని తెలిపారు శిక్షణలో పాల్గొన్న దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ని దివ్యాంగులందరూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలని అందుకు మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు నేను ప్రత్యేకంగా దివ్యాంగులకు వారి సమస్యలు పరిష్కారానికి ప్రథమ స్థానాన్ని ఇస్తామన్నారు దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి మా వంతు కృషి మేము చేస్తాము అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పర్పుల్ డివిఎఫ్ సొసైటీ ఇంచార్జ్ పెనుగొండ ఉపేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వ్యాపార అభివృద్ధి కోసం మా సంస్థ నుండి సహకారం ఇస్తున్నాము రాబోయే రోజుల్లో వైరా మండలంలోని దివ్యాంగులకు మా సంస్థ నుండి వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడానికి సహకారాన్ని అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ సి టి ఫ్యాకల్టీ షేక్ వహీద్ ఎాషా ప్రతినిధి ప్రతాప్ , ఎనేబుల్ కమిటీ ప్రతినిధులు దివ్యాంగులు పాల్గొన్నారు.

ప్రజలకు సౌకర్యాల కల్పనే ప్రథమ ప్రాధాన్యత...

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు పేర్కొన్నారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాళ్లవాగు బ్రిడ్జి నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు.బ్రిడ్జి పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు,వాహనదారులకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా మట్టి రోడ్డును ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి,మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ప్రజల సౌకర్యానికి ప్రాధాన్యతనిస్తు,నిర్మాణ పనుల సమయంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజా సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యత అని,ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్పొరేటర్ తూముల నరేష్,జిల్లా ఆర్ జి పి ఆర్ ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,పలువురు కార్పొరేటర్లు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో ఘనంగా కొమురం భీమ్, పండుగ సాయన్న జయంతి వేడుకలు

మహనీయుల ఆశయాలను నేటి తరానికి చాటాలి..రవి యాదవ్



హైదరాబాద్, అక్టోబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కొమురం భీమ్, పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమురం భీమ్, పండుగ సాయన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొమురం భీమ్ ఆదివాసీల హక్కుల కోసం నిజాం పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గొప్ప ఉద్యమ నాయకుడు. అడవులు, భూములు, నీటి వనరులపై గిరిజనులకు హక్కులు ఉండాలని నినదిస్తూ 'జల్, జంగల్, జమీన్' అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. అన్యాయానికి తలవంచకుండా తన ప్రజల కోసం పోరాడిన భీమ్ త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. అదేవిధంగా పండుగ సాయన్న ముదిరాజ్ పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన ప్రజావీరుడిగా గుర్తింపు పొందారు. నిజాం కాలంలో దొరలు, భూస్వాముల పెత్తందారితనానికి వ్యతిరేకంగా నిలిచి పేద ప్రజలకు అండగా నిలిచారు. ఆకలితో బాధపడుతున్న వారికి ఆహారం అందించడంతో పాటు సామాజిక చైతన్యానికి కృషి చేసిన మహనీయుడిగా చరిత్రలో నిలిచారు. ఆయనను ప్రజలు 'తెలంగాణ రాబిన్‌హుడ్'గా కూడా గుర్తు చేసుకుంటారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ.. కొమురం భీమ్, పండుగ సాయన్నల పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, వారి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెళ్లి

మహనీయులకు ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే...





బెల్లంపల్లి (లోకల్ గైడ్) : హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఆదివాసీ పోరాటయోధుడు కొమురం భీమ్,పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలకు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గురువారం హాజరయ్యారు.ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌లో పండుగ సాయన్న జయంతి వేడుకలు

తెలంగాణ ప్రజావీరుడు పండుగ సాయన్న పోరాటాలను, త్యాగాలను స్మరించుకున్న పోలీస్ అధికారులు.



రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీ, (లోకల్ గైడ్) : తెలంగాణ ప్రజావీరుడు పండుగ సాయన్న పోరాటాలు, త్యాగాలు ఎనలేనివని ఫ్యూచర్ సిటీ అడిషనల్ డీసీపీ షేక్ జహంగీర్ అన్నారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఆదేశాల మేరకు గురువారం ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజావీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు పండుగ సాయన్న జయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరొందిన పండుగ సాయన్న ధైర్యసాహసాలను, త్యాగాలను, పేద ప్రజల కోసం చేసిన పోరాటాలను పోలీస్ అధికారులు స్మరించుకున్నారు. మహబూబ్‌నగర్ ప్రాంతానికి చెందిన పండుగ సాయన్న 19వ శతాబ్దంలో భూస్వాముల దౌర్జన్యాలను ఎదిరించి పేదలు, బలహీన వర్గాల పక్షాన నిలిచారని గుర్తుచేశారు. అన్యాయానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఏసీపీ ఎం. హుస్సేనీ నాయుడు, ఎస్‌బీ అడ్మిన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎస్టేట్స్ ఆర్ఐ లక్ష్మణ్ రావు, హోంగార్డ్స్ ఆర్ఐ కృష్ణ, సీపీఓ స్టోర్స్ ఆర్ఐ శేఖర్, సీఏఓ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ(మంగలి)కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలి.

నాయిబ్రాహ్మణ నాయకులు, డిప్యూటీ సర్పంచ్ మంగలి శేఖర్.



జిల్లేడు చౌదరిగూడెం (లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్రంలో నాయిబ్రాహ్మణ కులాల బ్రతుకులు చాలా దుర్భరంగా మారాయని నాయి బ్రాహ్మణ సంఘాల నాయకులు,ఇంద్రనగర్ గ్రామ ఉప సర్పంచ్ మంగలి శేఖర్ 'లోకల్ గైడ్ 'మండల ప్రతి నిధితో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.నాయి బ్రాహ్మణ వృత్తి ద్వారా రోజు రోజుకు జీవనోపాధి కరవవు తుందన్నారు.దింతో యువతకు ఇబ్బందులు త లెత్తుతున్నాయన్నారు. ప్రస్తుత పార్టీ లు బీసీ డి నుండి బిసి ఎ లోకి చేర్చడం వంటి వార్తలు రావటం శోచనీయంగా ఉందని వారన్నారు. బిసి లో ఉన్న మంగలిల సంఖ్య16 మరో వరుసకు చేరుతుందన్నారు. ఇప్పటికే ఉపాధి లేక మంగలి కులాలు ఇబ్బందులు పడుతున్నామన్నారు. నాయి బ్రాహ్మణ కులం (మంగలి)ను ఎస్టీ జాబితాలో చేరిస్తే విద్యా ఉద్యోగ రంగాలలో ఫలాలు లభిస్తాయని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి నాయి బ్రహ్మన మంగలి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని మంగలి. శేఖర్ డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న కాంగ్రెస్ నాయకులు....

ఆధిపత్యం కోసం నియోజక వర్గంలో రౌడీ రాజకీయాలు....

గుండాల రాజ్యాన్ని తలపిస్తున్న కాంగ్రెస్ నాయకులు


ప్రజలు తిరగబడే పరిస్థితి తెచ్చుకోవద్దు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : పోలీస్ శాఖ అధికారులు ముఠా నాయకులకు రక్షణ కల్పించకుండా వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కన్వీనర్ సంకె రవి,జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్,గట్టు మహేందర్,బోండ్ల సరిత,రాతిపెల్లి నగేష్,బోయిరే రమాదేవిలు ఆరోపించారు.గురువారం వారు మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ అదికారంలోకి వచ్చినప్పటి నుండి అదికారాన్ని,పదవులను అడ్డుపెట్టుకొని మంచిర్యాల నియోజకవర్గంతో పాటు జిల్లాలో కాంగ్రెస్ నాయకులు తమ ఆధిపత్యం కోసం వ్యక్తిగత గ్రూపులు,ముఠాలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ భూములను,ప్రజల ఆస్తులను కబ్జాలు చెస్తు,ప్రజలను బెదిరిస్తు భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు అని అన్నారు.అధికారంలోకి వచ్చి 3సంవత్సరాలు దాటిపోతున్నా ప్రభుత్వం,నాయకులిచ్చిన హామీలను అమలు చెయ్యడం ప్రక్కకు పెట్టి కేవలం తమ ఆధిపత్యం,వ్యక్తి గత సంపాదన కోసం ప్రాకులాడడం తప్ప జిల్లా అభివృద్ధికి ఏలాంటి కృషి చేయ్యడం లేదన్నారు.మంచిర్యాల నియోజకవర్గంతో పాటు జిల్లాలలో కాంగ్రెస్ నాయకులు తమ అక్రమాలను,అక్రమ సంపాదన కొనసాగించుకోవడం కోసం గ్రూపులుగా,మూఠాలుగా ఎర్పడి అరాచక శక్తులుగా చలామణి అవుతు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తు ప్రజలను భయభ్రాంతులకు గురిచెస్తున్నారని,వీరి మూలంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగి ఎప్పుడు ఎం జరుగుతుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ కు ప్రజలు అధికారం ఇచ్చింది రౌడీ,గుండా,ముఠా రాకీయాలు చెయ్యడానికి కాదనే విషయం కాంగ్రెస్ ముఠా నాయకులు గ్రహించుకుంటే భవిష్యత్తులో ప్రజలే ప్రజా స్వామ్యాన్ని,శాంతి భద్రతలను కాపాడుకోవడం కోసం రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి వస్తుందని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు.మీకున్న అధికారాన్ని ఉపయోగించి జిల్లా ప్రజల సమస్యలు పరిష్కరిస్తు జిల్లా అభివృద్ధికి కృషి చెయ్యాలని డిమాండ్ చేసారు.

ఘనంగా సాయన్న జయంతి.

కామారెడ్డిలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



లోకల్ గైడ్ **కామారెడ్డి, అక్టోబర్ 22, 2026: :** తెలంగాణలో ధైర్యసాహసాలకు, ప్రజా పోరాటాలకు ప్రతీకగా నిలిచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (xణూజ)లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎప్ప ఉమారాణి శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, సహాయ బీసీ అభివృద్ధి అధికారి మామిండ్ల చక్రధర్ పాల్గొని పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు, ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. పండుగ సాయన్న చరిత్రను భావితరాలకు తెలియజేస్తూ, సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక చైతన్యం పెంపొందించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ నంద రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జల భిక్షపతి ముదిరాజ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కల్ల గంగారాజు ముదిరాజ్, కౌన్సిలర్లు కల్ల గణేష్ ముదిరాజ్, భాను ప్రసాద్ ముదిరాజ్, బీసీ విద్యార్థి జిల్లా అధ్యక్షులు నీలా నాగరాజు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బట్టు విట్టల్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, బహుజన సంఘ నాయకులు కొత్తపల్లి మల్లయ్య, ఒడ్డెర ఎల్లయ్య, ఎచీ+ాం జిల్లా కార్యదర్శి నాగరాజుతో పాటు నరేష్, పవన్, సునీత, స్వామి, శాంతీష్ తదితరులు పాల్గొన్నారు.పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమం నివాళులర్పణతో విజయవంతంగా ముగిసింది.పాల్గొన్న వారి వివరాలను క్రమబద్ధీకరించండివార్తను సంక్షిప్తంగా, ప్రభావవంతంగా మార్చండిఅధికారుల హోదాలను పూర్తిగా స్పష్టీకరించండి

కూలి కోసం వలసొస్తే.. కర్రల దెబ్బలా

మాణిక్యారంలో 19 ఏళ్ల వలస కూలిపై దాడి..

నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్!



సింగరేణి (కారేపల్లి), అక్టోబర్ 21 (లోకల్ గైడ్ న్యూస్): పొట్టకూటి కోసం సుదూర ప్రాంతం నుంచి వలస వచ్చి కూలి పని చేసుకుంటున్న 19 ఏళ్ల యువకుడిపై దాడి జరిగిన ఘటన సింగరేణి మండలంలో కలకలం రేపింది. మాణిక్యారం గ్రామంలో బుధవారం చోటుచేసుకున్న ఈ ఘటనలో రాజు అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఉపాధి కోసం వచ్చిన పేద వలస కూలీపై దాడి చేయడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానికుల కథనం ప్రకారం.. ఇతర రాష్ట్రం నుంచి జీవనోపాధి కోసం వచ్చిన రాజు మాణిక్యారం ప్రాంతంలో కూలి పని చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన రైతు భూక్య కోటయ్య రాజుపై దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో రాజు తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో సహచర కూలీలు, స్థానికులు బాధితుడిని కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఘటనపై ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించారు. అనంతరం రాజును ఆసుపత్రికి తరలించగా, అక్కడ ప్రాథమిక చికిత్స అందించారు. గాయాల తీవ్రత దృష్ట్యా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కారేపల్లిలో అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ఆటోలో తీసుకెళ్లాల్సి వచ్చిందని సమాచారం.

దాడికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

వలస కూలీ రాజుపై జరిగిన దాడిని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. బాధితుడితో కలిసి సహచర కూలీలు, స్థానికులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినప్పటికీ కేసు నమోదు చేయకుండా, నిందితుడిని స్టేషన్‌కు పిలిపించకుండా గాయపడిన కూలీని ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడం సరికాదని ఆయన విమర్శించారు. గతంలోనూ సంబంధిత రైతు రాజుపై దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని, దీంతో రాజు అతని వద్ద పని మానేసి మరో రైతు వద్ద కూలి పనికి వెళ్లాడని నాగేశ్వరరావు తెలిపారు. ఈ నేపథ్యంలో కక్షపూరితంగా దాడి చేసినట్లు ఆరోపణలు వస్తున్నందున ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస కూలీలను రప్పించుకుని, వారి ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని తక్కువ కూలీతో అధికంగా పని చేయించుకోవడమే కాకుండా భౌతిక దాడులకు పాల్పడటం అమానుషమని ఆయన పేర్కొన్నారు. బాధితుడు రాజుకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్య ఖర్చులను దాడికి పాల్పడిన వ్యక్తే భరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. భవిష్యత్తులో పేద కూలీలపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సింగరేణి మండల అధ్యక్షుడు కేశగాని ఉపేందర్, కార్యదర్శి యనమనగండ్ల రవి తదితరులు కూడా ఖండించారు.

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి..



లోకల్ గైడ్ (22అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, ప్రతి నీటి బొట్టును సంరక్షించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ **కామారెడ్డి:** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని, నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. గురువారం సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామంలోని రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు, పత్తి మార్కెటింగ్, కనీస మద్దతు ధరలపై రైతులకు అవగాహన కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, మార్కెటింగ్ విధానాలు, మద్దతు ధరలకు సంబంధించిన సమాచారాన్ని రైతులకు చేరవేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమం, ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా రైతులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంతో పాటు కామారెడ్డి జిల్లాలోనూ వర్షపాతం తక్కువగా నమోదవుతోందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలమట్టం సుమారు నాలుగు నుంచి ఐదు మీటర్ల మేర తగ్గిందని పేర్కొన్నారు. సదాశివనగర్, పెద్దకొడప్గల్, మహమ్మద్‌నగర్ తదితర మండలాల్లో వర్షపాతం లోటు కారణంగా పొడి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రాబోయే ఎనిమిది నుంచి తొమ్మిది నెలలు నీటి నిర్వహణ పరంగా అత్యంత కీలకమని, నిజాంసాగర్ ఆయకట్టుతో పాటు చిన్న చెరువులు, ఇతర నీటి వనరుల్లో నీటి లభ్యతను అంచనా వేసి రైతులు పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం రాబోయే యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను బట్టి వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, జొన్న, మొక్కజొన్న, శనగ, కంది, వేరుశనగ వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను అంచనా వేయకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేస్తే రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూమి స్వభావం, నేల పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలిప్రతి ఇంటి వద్ద, ప్రతి గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతలు, వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ గుంతలు, భూగర్భ జలాల పునరుద్ధరణ నిర్మాణాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వర్షపు నీరు వృథా కాకుండా సంరక్షించడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, రాబోయే కాలానికి తగిన విధంగా నీటి నిర్వహణ చేపట్టాలని కోరారు. నేల ఆరోగ్య పరిరక్షణతో సాగు ఖర్చులు తగ్గించాలి ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసారాన్ని పునరుద్ధరించడం, రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగాన్ని తగ్గించడంపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం, పంట మార్పిడి విధానాన్ని పాటించడం, పంట వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను క్రమంగా అవలంబించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించి, నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని పేర్కొన్నారు. ఉద్యాన పంటలతో అదనపు ఆదాయంరైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా ఆయిల్‌పామ్, కూరగాయలు తదితర ఉద్యాన పంటల సాగును పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, ఆదాయాన్ని పెంచుకునేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి నీటి బొట్టును సమర్థంగా వినియోగించుకుంటూ నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, సర్పంచ్ వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, తహసీల్దార్ మార్కెటింగ్ అధికారి రమ్య, సత్యనారాయణ, ఎంపీడీవో, ఎంపీపీ, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన చిర్రా రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి నియోజకవర్గ రాజకీయాలు,

పార్టీ కార్యక్రమాలపై చర్చ

కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌కు

భారీ మెజారిటీ ఖాయం

కేసీఆర్ సంక్షేమ పాలనను ప్రజలు మళ్లీ

కోరుకుంటున్నారు -చిర్రా రవీందర్ యాదవ్



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను ఉద్యమకారుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించినట్లుగా పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో నెలకొన్న అభిప్రాయాలు వంటి అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కేటీఆర్ సూచించినట్లుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని నిరంతరం కొనసాగించాలని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని స్పష్టం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పార్టీ బంపర్ మెజారిటీ సాధిస్తుందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, ప్రభుత్వ విధానాలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కేసీఆర్ సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కేటీఆర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకలపల్లి రాంరెడ్డి

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) అక్టోబర్ 22 : సోమవారం దసరా శరన్నవరాత్రుల సందర్భంగా దేశంలోని అష్టాదశ శక్తిపీఠాల్లో ఐదవ శక్తిపీఠమైన అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారిని,శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామివారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సం ప్రదాయ బద్ధంగా పూర్ణకుంభంతో న్యాయమూర్తికి, ఆయన కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ ఎన్.హరినాథ్ తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు సమర్పించారు.దసరా శరన్నవరాత్రుల పవిత్ర సందర్భంగా ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి,ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు సంప్రదాయ ప్రకారం తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు.

రాజధాని రణభేరి కార్యక్రమానికి భారీగా తరలిరావాలి

-మియాపూర్ నుంచి నరేన్ గార్డెన్స్ వరకు ర్యాలీ.. వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (తరణం ప్రతినిధి కృష్ణ: రాబోయే గ్రేటర్ ఎన్నికలను పురస్కరించుకుని తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'రాజధాని రణభేరి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, శేరిలింగంపల్లి ఇంచార్జ్ వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. 2026 అక్టోబర్ 23 మధ్యాహ్నం 2.00 గంటలకు మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్‌లో రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అధ్యక్షతన 'రాజధాని రణభేరి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జ్‌లు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మియాపూర్ ఆల్విన్ సర్కిల్ నుంచి నరేన్ గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ తెలిపారు. తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రతి కార్యకర్త ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. రాజధాని రణభేరి కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గంతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ రక్షణ సేన అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

ఎంవీఎస్ఆర్ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

మృతురాలి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలి

గాయపడిన వారికి రూ.50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలిలి



హైదరాబాద్: నాదర్‌గుల్‌లోని ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో దసరా దాండియా వేడుకల సందర్భంగా లైటింగ్ పోల్ కూలిపడిన ఘటనపై కోదాడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఓయూ జేఏసీ చైర్మన్ సోంపంగి అఖిల్ న్యూఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సీ)కు ఫిర్యాదు చేశారు. ఈ ప్రమాదంలో విద్యార్థిని సోనీ నారాయణ దాస్ మృతి చెందగా, మరో 25 మంది గాయపడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతురాలి కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, గాయపడిన వారికి రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని ఆయన కోరారు. ప్రైవేటు ఈవెంట్ల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల అనుమతులను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనకు కారణమైనట్లు ఆరోపిస్తున్న సాకేత్ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి కఠినమైన భద్రతా నిబంధనలు రూపొందించాలని, విద్యార్థుల ప్రాణాలకు ముప్పు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సి ఎం కు స్వాగతం పలికిన కలెక్టర్



నారాయణపేట అక్టోబర్ 22 : కొడంగల్ పర్యటన సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. గురువారం కొడంగల్ కు విచ్చేసిన ముఖ్యమంత్రి కి హెలిపాడ్ దగ్గర జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి విజయ దశమి పర్వదినం సంద ర్భంగా జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

నారాయణపేట జిల్లాలో ఎల్ నీనో... నిబంధనలు

అతిక్రమిస్తే చర్యలు కలెక్టర్ హెచ్చరిక



నారాయణపేట అక్టోబర్ 22 : నారాయణపేట జిల్లా లో సుమారు 40 శాతం వర్షపాత లోటు, ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో - తీవ్ర భూగర్భ జలాల హెచ్చరిక, యాసంగి (రబీ) పంటల మార్పిడిపై రైతులకు విజ్ఞప్తి, మరియు బోర్‌వెల్ డ్రిల్లింగ్ ఏజెన్సీలకు కలెక్టర్ ప్రియాంక నిబంధనల ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం నెలకొన్నఎల్-నినో పరిస్థితులు, జిల్లా వ్యాప్తంగా నమోదైన సుమారు 40 శాతం వర్ష పాత లోటు కారణ ముగా భూగర్భ జల మట్టాలు, సహజ పునరుద్ధరణ తీవ్రంగా పడిపోయాయని భూగర్భ జల శాఖ నిర్వహించినహైడ్రో-జియోలాజికల్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయనీ జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతెలిపారు.భూగర్భ జలాశయాల పతనాన్ని నివారించడానికి, తాగునీటి అవసరాలను పరిరక్షించడానికి రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో నీటి ఎద్దడిని ఎదుర్కొనేం దుకు, తెలంగాణ నీరు, భూమి, చెట్ల చట్టం నిబం ధనల ప్రకారం భూగర్భ జల శాఖ, నారాయణపేట జిల్లా ప్రజలకు, రైతులకు బోర్ వెల్ ఏజెన్సీలకు కింది కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. యాసంగి (రబీ) సీజన్‌లో వరి సాగును నిలిపివేయాలి,భూగర్భ జల మట్టాల గణాంకాల ప్రకారం, ప్రస్తుత నీటి లభ్యత అధిక నీటి విని యోగం కలిగిన వరి పంట కు ఏమాత్రం సరిపోదు. కావున, నారాయణపేట జిల్లాలోని రైతులందరూ ఈ యాసంగి సీజన్లో వరి పంటను సాగు చేయవద్దని భూగర్భ జల శాఖ విజ్ఞప్తి చేస్తోందన్నారు.వరి సాగుకు నిరంతరం అధిక నీరు అవసరం అవుతుంది. దీని వల్ల లోతట్టు జలాశయాలు వేగంగా ఎండిపోయి, పంట కాలం మధ్యలోనే బోర్‌వె ల్‌లలో నీరు అడుగంటి పోయి తీవ్ర పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.అంతేకాకుండా, చుట్టుపక్కల గ్రామాల తాగునీటి వనరులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.రైతులు తక్కువ నీటితో సమృద్ధిగా దిగుబడిని ఇచ్చే ఆరుతడి పంటలైన శనగ, వేరుశనగ,పొద్దుతిరుగుడు , జొన్న, సజ్జ, రాగులు, మొక్కజొన్న తక్కువ వ్యవధి కలిగిన కూరగాయ లు / పప్పుధాన్యాల వైపు మళ్లాలి. డ్రిప్ ,స్ప్రింక్లర్ సేద్య పద్ధతులను ఉపయో గించి నీటిని పొదుపుగా వినియోగించుకోవాలనీ సూచించారు.వాల్టా చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం, నారాయణపేట జిల్లా పరిధిలో జరిగే అన్ని రకాల (వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక, గృహ) బోర్‌వెల్ తవ్వకాలు కఠినమైన పర్యవేక్షణకు లోబడి ఉంటాయన్నారు. డ్రిల్లింగ్ ఏజెన్సీలు, రిగ్గు ఆపరేటర్లు కింది ఆదేశా లను ఖచ్చితంగా పాటిం చాలన్నారు.నారాయణపేట జిల్లాలో పనిచేసే ప్రతి బోర్‌వెల్ డ్రిల్లింగ్ రిగ్గు సక్షమ వాల్టా అథారిటీ / భూగర్భ జల శాఖ వద్ద చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రే షన్ కలిగి ఉండాలన్నారు. రిజిస్ట్రేషన్ లేని రిగ్గులను తక్షణమే సీజ్ చేయడం జరుగుతుందనీ స్పష్టం చేశారు. వాల్టా అథారిటీ జారీ చేసిన అధికారిక లిఖితపూర్వక అనుమతి/ఎన్ ఓ సు పత్రాన్ని స్వయంగా పరిశీలించ కుండా డ్రిల్లింగ్ ఏజెన్సీలు ఎట్టి పరిస్థితుల్లోనూ బోర్‌వెల్ తవ్వకాలు జరపకూడదనీ తెలిపారు.ప్రభుత్వ/రక్షిత మంచి నీటి వనరులు (మిషన్ భగీరథ, గ్రామ పంచాయతీ, మునిసిపల్ బావులు/బోర్లు) ఉన్న ప్రాంతానికి 250 మీటర్ల వ్యాసార్ధంలో ఎలాంటి కొత్త బోర్‌వెల్ తవ్వడం వాల్టా చట్టం ప్రకారం పూర్తిగా నిషేధం అన్నారు.అధికంగా నీటి వినియోగం ఉన్న ప్రాంతాల్లోభూగర్భ జల శాఖ గుర్తించిన అతిగా నీటి వినియోగం ఉన్న లేదా ప్రమాదకర స్థితిలో ఉన్న గ్రామాలు/ప్రాంతాల్లో శాఖ యొక్క సాంకేతిక సాధ్యా సాధ్యాల నివేదిక లేకుండా లోతైన బోర్ల తవ్వకాలు జరపరాదన్నారు.వాల్టా అనుమతి లేకుండా అక్ర మంగా బోర్‌వెల్స్ తవ్వే డ్రిల్లింగ్ ఏజెన్సీలు లేదా రిగ్గు యజమానులపై తక్షణమే రిగ్గుల జప్తు/సీజ్, రిజిస్ట్రేషన్ రద్దు, పర్యావరణ నష్టపరిహార రుసుము విధింపు భూ యజమానితో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందనీ హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్ల తో ప్రతి పేద కుటుంబానికి భరోసా

కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్



నారాయణపేట అక్టోబర్ 22 : ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ళతో ప్రతి పేద కుటుంబానికి భరోసా కల్పించారని నర్వా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ అన్నారు. మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవ ర్గం నర్వ మండలంలోని లక్కర్ దొడ్డి, పాతర్చేడు, రాజు పల్లి, నాగిరెడ్డిపల్లి, గ్రామలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు నూతన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం హర్షణీయం. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను నిజం చేయాలనే ప్రజా ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.ఎంపీడీవో శ్రీనివాస్ , నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ తమ చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.సొంతింటి కల సాకారం దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో అడుగు.పేదల సంక్షేమమే లక్ష్యంగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్న మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి, అలాగే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు అందించిన నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో రాఘవేందర్ , ఏఎంసీ వైస్ చైర్మన్ డి. కృష్ణ రెడ్డి ,మండల నాయకులు, జగన్మోహన్ రెడ్డి,, మాదిరెడ్డి రవీందర్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు శరణప్ప , లంకల్ మహేష్, ఏఎంసీ డైరెక్టర్ నెట్టెంపాడు వెంకటయ్య, నర్వ గ్రామ సర్పంచ్ టి హనుమంతు రెడ్డి, పాతర్చేడు గ్రామ సర్పంచ్ లద్దకాడి లింగమ్మ మన్యం, నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్, అంకె భాగ్యమ్మ చంద్రశేఖర్, రాజుపల్లి గ్రామ సర్పంచ్, అరుణ సంజీవరెడ్డి, లక్కర్ దొడ్డి ఉపసర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, నర్వ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్దల ఆంజనేయ రెడ్డి గారు,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి బిసం రవికుమార్ కార్యకర్తలు, యాంకి జనార్దన్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజా యోధుడు పండుగ సాయన్న

అదనపు కలెక్టర్ శ్రీను



నారాయణపేట అక్టోబర్ 22 : నిరంకుశ పాలనకు, పెత్తందారులు, భూస్వాము లు, జమీందారీ వ్యవస్థల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ ప్రజా యోధుడు పండుగ సాయ న్న ముదిరాజ్ అని నారాయణపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా వాణి హాల్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పండుగ సాయన్న జయంతి వేడుకల సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీను పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలపై జరిగిన అణచివేతను ఎదిరించి, పేద ప్రజల సంక్షేమం కోసం పోరాడిన ధైర్యశాలి పండుగ సాయన్న అని కొనియాడారు.తెలంగాణ ప్రజా వీరుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచి న పండుగ సాయన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకర మని తెలిపారు. సమాజం లోని పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు, ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బడుగు, బలహీన వర్గాల అభ్యున్న తికి పాటుపడిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం పోరాడిన ఇలాంటి మహనీయుల జీవితాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం, సేవాభావం, పేదల పట్ల మానవత్వం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్, కలెక్టరేట్ ఏ వో అనిల్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, ముదిరాజ్ సంఘం నాయకులు గవినోళ్ళ శ్రీనివాస్, వకీల్ సంతోష్ కుమార్, ఆకుల బాలప్ప, కాకర్ల భీమయ్య, పోషల్ వినోద్, నర్సిములు, పాండు, ఎల్ ఐ సీ లక్ష్మణ్, మల్లేశ్, పోలేమోని గోవింద్, గౌనీ శీను, ఇతర సభ్యులు,ముదిరాజ్ యువజన సంఘం నాయకులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు: ఘన నివాళులర్పించిన అదనపు కలెక్టర్ వెంకటాచారి

వికారాబాద్ జిల్లాలో ఘనంగా పండుగ సాయన్న జయంతి



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : తెలంగాణ బడుగు బలహీన వర్గాల రాబిన్‌హుడ్, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి ముఖ్య అతిథిగా పాల్గొని, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిజాం పాలనలో దొరల అరాచకాలపై పోరాటం ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. అనాటి నిజాం ప్రభుత్వ హయాంలో భూస్వాములు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన యోధుడు పండుగ సాయన్న అని కొనియాడారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలిచి పోరాడిన ఆయన, "తెలంగాణ రాబిన్‌హుడ్"గా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని తెలిపారు. యువతకు స్ఫూర్తిదాయకం నేటి యువత పండుగ సాయన్న పోరాట స్ఫూర్తిని, సామాజిక స్పృహను అలవర్చుకుని ఆదర్శంగా ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ సభ్యులు కె. రంగా రాజ్, జయపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నర్సిములు, సంబంధిత శాఖల అధికారులు, బీసీ సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ ను పరామర్శించిన నాయకులు...



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి నియోజకవర్గ ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ గత 2రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్నాడు.బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పిఎ లు గడ్డం ప్రసాద్,టిఎస్ఎస్ఎం ప్రసాద్ లు గురువారం ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఆయనకు మెరుగైన వైద్య సహాయ సహకారాలు అందించడానికి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని వారు భరోసా కల్పించి ఆర్థిక సహాయం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఫోన్ ద్వారా ఆయనను పలకరించి ఆరోగ్యం మెరుగుపడేంతవరకు వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని సూచించారు.వారి వెంట 8వ వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్,నాయకులు ఇక్రముద్దీన్,చిప్ప మనోహర్,జి శ్రీనివాస్,ఎండి ఆసిఫ్,షేక్ యూనిస్ తదితరులు ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపుల్ల రెండెళ్లి

తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న.

కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు

మండల కేంద్రంలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



జిల్లేడు చౌదర్ గూడెం (లోకల్ గైడ్) : నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయులు తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు రాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్ద ఎలికిచర్ల, మండల కేంద్రంలో పండుగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. పండుగ సాయన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ ప్రజల అణచివేతను ఎదిరించి పోరాడిన ప్రజా వీరుడు అని తెలిపారు.తెలంగాణ ప్రజావీరుడుగా,తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన ఆయన జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.సమాజంలోని పేద ప్రజల కష్టాలను గుర్తించి,వారి సంక్షేమానికి కృషి చేశారని,ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు.సమాజంలోని పేద ప్రజల సంక్షేమానికి తోడ్పడిన ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు,కావలి మల్లేష్,తోకల యాదయ్య మేడిపల్లి శీను, బండారి వెంకటేష్ సురేందర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నకల్వల సహకార సంఘాన్ని పరిశీలించిన డీసీసీబీ అధికారులు





పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 22 (లోకల్ గైడ్) : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ (అపకోబు డీసీసీబీ) అసిస్టెంట్ జనరల్ మేనేజర్, అధికారులు, సిబ్బంది చిన్నకల్వల సహకార సంఘాన్ని సందర్శించి, సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యాపారాలు, రుణాల పంపిణీని పరిశీలించారు. పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, చిరు వ్యాపారులకు రుణాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలు, గోదాములు, పెట్రోల్ పంపు నిర్వహణ తీరును సమీక్షించారు. సంఘం కార్యకలాపాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ డెవలప్‌మెంట్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు గౌరవెల్లి మురళీధర్ రావు కార్యదర్శి వల్లకొండ రమేష్ సంఘం వివరాలను అధికారులకు వివరించారు. డీసీసీబీ సహకారంతో భవిష్యత్తులో ఫంక్షన్ హాల్ నిర్మాణం, బంగారు రుణాల పంపిణీ ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు గౌరవెల్లి మురళీధర్‌రావు తెలిపారు.

శ్రీ లక్ష్మి ఎంటర్ప్రైజెస్ అరుణ్ ఐస్క్రిమ్ షాపు ను ప్రారంభం





పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 22 (లోకల్ గైడ్) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి ఎంటర్ప్రైజెస్ అరుణ్ ఐస్క్రిమ్ షాపు ను ప్రారంభించిన అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు షాప్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు...

పోగొట్టుకున్న బంగారు చైన్ బాధితుడికి అప్పగించిన పోలీసులు

-సీసీ కెమెరాల ఆధారంగా చైన్‌ను గుర్తించిన పోలీసులు



పఠాన్ చేరు, అక్టోబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బొల్లారం డివిజన్ పరిధిలోని వైయస్సార్ కాలనీలో దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా పోగొట్టుకున్న తులం బంగారు చైన్‌ను పోలీసులు బాధితుడికి అప్పగించారు. అక్టోబర్ 20న శోభాయాత్రలో యువకులు రంగులు చల్లుకునే సమయంలో ఓ యువకుడి బంగారు చైన్ పోయింది. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, మరుసటి రోజు పోలీసులు స్థానిక సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. ఓ బాలుడికి చైన్ దొరికినట్లు గుర్తించి, దానిని స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఎస్‌హెచ్‌ఓ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో బంగారు చైన్‌ను బాధితుడికి అప్పగించారు. చైన్‌ను తిరిగి అందించిన పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

వికారాబాద్ జిల్లా కొడంగల్ లో సీఎం పర్యటన విజయవంతం...

పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు

లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : వికారాబాద్ జిల్లా కొడంగల్ లో జరిగిన ముఖ్యమంత్రి పర్యటనను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విజయవంతంగా ముగించడంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పర్యటన సందర్భంగా పటిష్టమైన భద్రతా చర్యలు, సమన్వయ లోపం లేకుండా తీసుకున్న ముందస్తు చర్యలపై





ఆమె ప్రశంసల వర్షం కురిపించారు. ముందస్తు ప్రణాళికతో పటిష్ట భద్రత సీఎం పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ తరఫున పకడ్బందీ ముందస్తు ప్రణాళికలను రూపొందించినట్లు ఎస్పీ తెలిపారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి విభాగాన్ని సమన్వయం చేస్తూ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. విధులకు కేటాయించిన అధికారులు మరియు సిబ్బంది పూర్తి అప్రమత్తతతో వ్యవహరించడం వల్లే ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ముగిసిందని ఆమె స్పష్టం చేశారు. ఇతర జిల్లాల పోలీసుల సేవలు కీలకం ఈ బందోబస్తు విధుల్లో కేవలం వికారాబాద్ జిల్లా సిబ్బంది మాత్రమే కాకుండా, ఇతర జిల్లాల నుంచి విధులకు విచ్చేసిన పోలీసు బృందాలు సైతం అత్యంత క్రమశిక్షణతో వ్యవహరించాయని ఎస్పీ కొనియాడారు. అందరూ సమన్వయంతో తమకు కేటాయించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వర్తించడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.

భవిష్యత్తులోనూ ఇదే అంకితభావం కొనసాగించాలి

ఈ సందర్భంగా బందోబస్తులో పాల్గొన్న ప్రతి ఒక్క పోలీసు అధికారికి, సిబ్బందికి ఎస్పీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో నిర్వహించే ఇలాంటి అధికారిక కార్యక్రమాలలోనూ ఇదే తరహా అంకితభావం, నిబద్ధత, సమన్వయాన్ని ప్రదర్శించి పోలీసు శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.

ఘనంగా ముగిసిన బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ సార్వజనిన్ దుర్గాపూజ వేడుకలు

హైదరాబాద్, అక్టోబర్ 22: బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ (బీసీఏ) హైదరాబాద్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15 నుంచి 20వ తేదీ వరకు బంజారా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 53వ సార్వజనిన్ దుర్గాపూజ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఆరు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాల్లో హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన బెంగాలీ సమాజ సభ్యులు, వివిధ సంస్కృతులకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక ఐక్యత, సామాజిక సమైక్యతకు ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయి. ఈ సందర్భంగా బీసీఏ అధ్యక్షుడు సంజయ్ పాన్ మాట్లాడుతూ.. ఈ ఏడాది దుర్గాపూజ వేడుకల్లో భక్తి, సంప్రదాయం, సంస్కృతి, సామాజిక ఐక్యతగా నిలిచాయని తెలిపారు. పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ బెంగాలీ వంటకాలు, పండుగ సందడి ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. బీసీఏ కార్యవర్గ సభ్యుడు బిప్లబ్ ముఖోపాధ్యాయ్





మాట్లాడుతూ.. సందర్శకులందరికీ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ముఖ్య అతిథిగా నవీన్ మిట్టల్

తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారని వివరించారు. ఐదు దశాబ్దాలకు పైగా సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షిస్తూ, ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువస్తున్న బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ సేవలను ఆయన అభినందించారు. సంస్థ సహాయ ప్రధాన కార్యదర్శి, పీఆర్ --మీడియా సమన్వయకర్త డాక్టర్ త్రిషీతా ముఖర్జీ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ద్వారా సంస్థ కార్యక్రమాల గురించి తెలుసుకుని ఈ ఏడాది పలువురు కొత్తవారు వేడుకల్లో పాల్గొన్నారని, సంస్థతో అనుబంధం ఏర్పరచుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.

పేదల పాలిట పెన్నిధి పండుగ సాయన్న!

- బంట్వారంలో ఘనంగా జయంతి వేడుకలు.

- పేదల ఆకలి తీర్చేందుకు జీవితాన్నే పణంగా పెట్టిన మహనీయుడు.

- రజాకార్ల దౌర్జన్యాలను ఎదిరించి పేదల పక్షాన నిలిచిన పోరాటయోధుడు.

లోకల్ గైడ్/బంట్వారం: పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా, అణగారిన వర్గాల పక్షాన నిలబడి అన్యాయాలను ఎదిరించిన మహనీయుడు పండుగ సాయన్న అని పలువురు నాయకులు కొనియాడారు. బంట్వారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.

పేదల ఆకలి తీర్చేందుకు పోరాటం.

పండుగ సాయన్న బుస్వాముల వద్ద నుంచి ధాన్యాన్ని సేకరించి పేదలకు పంచుతూ, ఆకలితో అలమటించే నిరుపేదల కడుపు నింపేందుకు తన జీవితాన్నే పణంగా పెట్టారని నాయకులు



పేర్కొన్నారు. పేదల కష్టాలను తన కష్టాలుగా భావించి, వారి సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన వ్యక్తిగా ఆయనకు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు.

దౌర్జన్యాలకు ఎదురొడ్డి.. పేదల పక్షాన.

రజాకార్ల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరిస్తూ, అణగారిన ప్రజలకు అండగా నిలిచిన పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి మరువలేనిదని అన్నారు. అధికారం, ఆధిపత్యం ముందు తలవంచకుండా పేదల పక్షాన నిలబడిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువలేమని తెలిపారు.

పండగ సాయన్న త్యాగాలు చిరస్మరణీయం.

పండుగ సాయన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, పేదలకు అండగా నిలవడం, సమాజంలో ఐక్యతను పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పిలుపునిచ్చారు. ఆయన సేవలను భావితరాలకు తెలియజేస్తూ, ఆయన చూపిన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అప్పాయిగూడెం అభివృద్ధికి దండు ప్రవీణ్ దిశానిర్దేశం!

చెరువుల సంరక్షణకు శ్రీకారం.. రైతుల సాగుకు భరోసాగా ఎల్‌నీనోపై అవగాహన

కారేపల్లి, అక్టోబర్ 22 (లోకల్ గైడ్ న్యూస్): గ్రామ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ ప్రత్యేక చొరవతో గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు అమృత్ సరోవర్ వద్ద పరిశుభ్రత, స్వచ్ఛంద శ్రమదానం, మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టారు. మరోవైపు రైతులకు వాతావరణ మార్పులపై అవగాహన కల్పించేందుకు రైతు వేదికలో ఎల్‌నీనో ప్రభావాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

అమృత్ సరోవర్ చెరువు వద్ద శ్రమదానం

గ్రామంలోని పెద్ద చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, నీటి వనరులను సంరక్షించాలనే లక్ష్యంతో అమృత్ సరోవర్ వద్ద ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. చెరువు పరిసరాల్లో పరిశుభ్రత పనులు చేపట్టి, స్వచ్ఛంద శ్రమదానం చేశారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటారు. నీటి వనరుల పునరుజ్జీవనం, చెరువుల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. నీటి వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశమిచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల



భాగస్వామ్యాన్ని పెంచుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ఎల్‌నీనో ప్రభావాలపై రైతులకు శిక్షణ

అప్పాయిగూడెం రైతు వేదికలో ఆత్మ వ్యవసాయ విస్తరణ కార్యక్రమం అధ్వర్యంలో ఎల్‌నీనో ప్రభావాలపై రైతులకు అవగాహన, శిక్షణ ఇచ్చారు. వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయ రంగంపై పడే ప్రభావం, వర్షపాతంలో మార్పులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, నీటి పొదుపు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, వ్యవసాయ శాఖ సూచనలను పాటించాల్సిన అవసరంపై వివరించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అందుబాటులో ఉన్న వ్యవసాయ సలహాల ఆధారంగా సాగు నిర్ణయాలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించుకునేందుకు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టడం ఎంతో అవసరమని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ మాట్లాడుతూ, గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణతో పాటు రైతులకు అవసరమైన వ్యవసాయ సమాచారాన్ని అందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు, రైతుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్, ఈసీ సుధీర్, వ్యవసాయ విస్తరణ అధికారి మున్నీ, వార్డు సభ్యుడు కుంజా కృష్ణ ప్రసాద్, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రంగెడ్డి

వికారాబాద్ సైబర్ టిప్‌లైన్ హెచ్చరిక: రెండు కేసులు నమోదు; బాలల లైంగిక వేధింపుల మెటీరియల్‌పై పోలీసుల హెచ్చరిక

- మైనర్లతో కూడిన అసభ్యకరమైన లేదా లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్‌ను వీక్షించడం,

- డౌన్‌లోడ్ చేయడం లేదా ఇతరులకు పంపడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు

వికారాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘు కుమార్



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు నెలల్లో రెండు సైబర్ టిప్‌లైన్ కేసులు నమోదైన నేపథ్యంలో ఈ హెచ్చరిక వెలువడింది. ఈ అంశంపై అవగాహన కల్పించడానికి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నివారించడానికి పోలీసులు ఒక ప్రత్యేక సలహా మార్గదర్శకాన్ని (అడ్వైజరీ) జారీ చేశారు. పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లను వాడుతున్నప్పుడు తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని కోరారు. సైబర్ టిప్‌లైన్ అంటే ఏమిటి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లాయిటెడ్ చిల్డ్రన్ (ఎం సి ఎం ఈ సి) సంస్థ, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికి సంబంధించిన చట్టవిరుద్ధమైన డిజిటల్ కంటెంట్‌ను ట్రాక్ చేస్తుంది మరియు గుర్తిస్తుంది.ప్రపంచ స్థాయి గుర్తింపు: బాలల లైంగిక వేధింపుల మెటీరియల్‌ను (సి ఎస్ ఏ ఎం వీక్షిస్తున్న, డౌన్‌లోడ్ చేస్తున్న లేదా పంచుకుంటున్న వ్యక్తుల ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) చిరునామాలు, పరికర గుర్తింపు సంఖ్యలు (డివైస్ ఐడీలు) మరియు సామాజిక మాధ్యమాల ఖాతాల (ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటివి) సమాచారాన్ని ఈ సంస్థ సేకరిస్తుంది. చట్టపరమైన చర్యలు: ఈ సమాచారాన్ని జాతీయ సంస్థలకు మరియు సంబంధిత రాష్ట్ర అపరాధ రికార్డుల బ్యూరోలకు (ఎస్సీ ఆర్.బి) పంపుతారు. పోలీసుల చర్య: స్థానిక అధికార పరిధిని గుర్తించిన తర్వాత, సంబ ంధిత వ్యక్తులపై అధికారిక కేసులు నమోదు చేయాలని రాష్ట్ర అపరాధ రికార్డుల బ్యూరో స్థానిక పోలీసు స్టేషన్‌లకు ఆదేశాలు జారీ చేస్తుంది. తల్లిదండ్రులకు విజ్ఞప్తి చదువు లేదా ఇతర అవసరాల కోసం తల్లిదండ్రులు ఎటువంటి పర్యవేక్షణ లేకుండా తమ పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లను చేతికి ఇస్తున్నారని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘు కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

బోడాయిగూడెం గ్రామంలో పోలీసుల విస్తృత 'కార్డన్ సెర్చ్'



భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి), : జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండల పరిధిలోని బోడాయిగూడెం గ్రామంలో పోలీసులు ఆకస్మికంగా 'కార్డన్ సెర్చ్' విస్తృత తనిఖీలు నిర్వహించారు. కాటారం డీఎస్పీ ఏ. సూర్యనారాయణ, మహాదేవ్‌పూర్ సీఐ ఎన్. వెంకటేశ్వర్లు ముందస్తు ఆదేశాల మేరకు, పలిమెల ఎస్ఐ టి. సాయి శశాంక్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు ఈ తనిఖీలను చేపట్టాయి.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని, పరిసర ప్రాంతాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను గుర్తించడంతో పాటు, పలు వాహనాలను ఆపి డాక్యుమెంట్లను పరిశీలించారు. సరైన వాహన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు చలానాలు విధించి జరిమానాలు వసూలు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి అన్ని పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని పోలీసులు హెచ్చరించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ.. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు పోలీసులకు సంపూర్ణంగా సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు గానీ, డయల్ 100కి గానీ సమాచారం అందించాలని కోరారు.

జాతర ప్రాంగణంలోనే బహిరంగంగా దాడి జరగడం తీవ్ర కలకలం రేపుతోంది.

భక్తుల రక్షణ, సిబ్బంది భద్రతను పర్యవేక్షించాల్సిన దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు (ఈవో), చైర్మన్ మరియు తోటి సిబ్బంది ఈ ఘటనపై పూర్తిగా మౌనం వహించడం, బాధితుడికి అండగా నిలబడకపోవడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది.



కారేపల్లి,అక్టోబర్ 22 (లోకల్ గైడ్ న్యూస్): పోలీసుల నిర్లక్ష్యం -- నిందితుడి విడుదల: దాడి చేసిన దుండగుడిని అక్కడికక్కడే పట్టుకుని అప్పగించినప్పటికీ, చట్టాన్ని రక్షించాల్సిన పోలీస్ శాఖ నిందితుడిని సులువుగా వదిలిపెట్టడం అనేక అనుమానాలకు తావిస్తోంది. విధి నిర్వహణలో ఉన్న ఒక ఉద్యోగికి రక్షణ కల్పించాల్సింది పోయి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం శాంతి భద్రతల వైఫల్యానికి అద్దం పడుతోంది. న్యాయం జరగాలి -- తక్షణ డిమాండ్లు: సింగరేణి మండల పరిధిలోని ఉ ని రి కా య్ ల ప ల్లి గ్రామపంచాయతీ శ్రీ కోట మైసమ్మ అమ్మవారి జాతరలో గత ముప్పై ఏళ్లుగా దేవాదాయ శాఖను నమ్ముకుని సేవలందిస్తున్న రవికుమార్‌కు ఆ శాఖ నుండి అన్ని విధాలా పూర్తి న్యాయం జరగాలి. 1. శాఖాపరమైన రక్షణ మరియు విచారణ: దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, రవికుమార్‌పై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణించాలి. బాధితుడికి తగిన వైద్య సహాయం, భద్రత కల్పించడంతో పాటు అండగా నిలబడాలి. 2. కఠిన చట్టపరమైన చర్యలు: నిందితుడిని వదిలేసిన పోలీసుల తీరుపై ఉన్నతాధికారులు సమీక్ష జరపాలి. దాడికి పాల్పడిన వ్యక్తినీ, అతనికి సహకరించిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి. 3. ఉద్యోగ భద్రత -- గౌరవం: ఎంతో కాలంగా నిబద్ధతతో పనిచేస్తున్న ఇటువంటి ఉద్యోగులపై దాడులు జరిగితే యాజమాన్యం పట్టించుకోకపోతే భవిష్యత్తులో సిబ్బంది ప్రాణాలకు రక్షణ ఉండదు. కాబట్టి, రవికుమార్‌కు జరిగిన అన్యాయానికి దేవాదాయ శాఖ బాధ్యత వహించి, ఆయన ఆత్మగౌరవాన్ని, భద్రతను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలిమందులు, వైద్య పరీక్షల కిట్లు అందుబాటులో ఉంచాలి






పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 22 (లోకల్ గైడ్) : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సుల్తానాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలు, మందుల నిల్వలు, వైద్య పరీక్షల నిర్వహణ, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, వైద్యులు, వైద్య సిబ్బంది విధులకు నిర్దేశించిన సమయానికి హాజరై, విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఓపీ సేవలను మరింత మెరుగుపరచాలని, రోగులకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించాలని ఆదేశించారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన పరిస్థితులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.మందులు, వైద్య పరీక్షల కిట్లు అందుబాటులో ఉండాలి ఆసుపత్రిలో అవసరమైన మందుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా ముందస్తుగా తగిన నిల్వలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. మందుల వినియోగం, నిల్వల వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా, రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు పరీక్షల కిట్లను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని, నిల్వలు తగ్గకముందే వాటిని సమకూర్చుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాల ఆసుపత్రి ఆవరణ, రోగుల వేచిచూసే ప్రదేశాలు, వైద్య పరీక్షల గదులు, వార్డులు, శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. రోగులకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, వైద్య వ్యర్థాలను నిబంధనల ప్రకారం సురక్షితంగా తొలగించాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రోగులకు అవసరమైన కనీస సౌకర్యాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రోగులతో మర్యాదగా వ్యవహరించాలి ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులతో వైద్యులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. రోగుల సమస్యలను ఓపికగా విని, వారికి అందించే వైద్య సేవల గురించి స్పష్టంగా వివరించాలని తెలిపారు. రోగులకు వైద్య సేవల విషయంలో సరైన సమాచారం అందిస్తూ, వారి పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచాలని, ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలను నిరంతరం పర్యవేక్షిస్తూ, లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దుకోవాలని ఆదేశించారు.జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రోగుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు.ఈ పర్యటనలో సంబంధిత డాక్టర్లు,తదితరులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

దాత అనుముల అశోక్ రెడ్డి

ఊషన్నపల్లి పాఠశాలకు రూ. 20 వేల గ్లాస్ బోర్డు వితరణ



పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 22 (లోకల్ గైడ్) : కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గురువారం మధ్యాహ్నం అదే గ్రామానికి చెందిన అనుముల అశోక్ రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనుముల రాజేశం, ప్రముఖ పాత్రికేయుడు ముస్కు అశోక్, గంగారం గ్రామపంచాయతీ సర్పంచి రేకుల జ్యోతి భర్త రేకుల రఘులతో కలిసి రూ. 20 వేల విలువైన గ్లాస్ బోర్డును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదివిన అనుముల అశోక్ రెడ్డి గతంలో ఈ గ్లాస్ బోర్డు ద్వారా ఆవైన్ తరగతులను నిర్వహించేవారు. ప్రస్తుతం ఆయన హనుమకొండలో నివాసం ఉంటున్నారు. దసరా పండుగ సెలవులకు తమ సొంతూరు ఊషన్నపల్లికి వచ్చిన అశోక్ రెడ్డి పాఠశాల పిల్లల ప్రయోజనం కోసం రూ. 20 వేల విలువైన గ్లాస్ బోర్డును తన తండ్రి, తమ్ముడు అనుముల రాజేశం, అనుముల శ్రీనివాసరెడ్డి, ప్రముఖ పాత్రికేయుడు ముసుకు అశోక్, గంగారం గ్రామపంచాయతీ సర్పంచి రేకుల జ్యోతి భర్త రేకుల రఘులతో కలిసి ఆయన పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాత అనుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, నూతనంగా అందమైన, అద్భుతమైన పాఠశాల భవనాలను నిర్మించారన్నారు. పిల్లలకు ఉపయోగకరంగా పాఠశాల గోడలపై బొమ్మలు వేయించడమే కాకుండా పదజాలాభివృద్ధిని పెంపొందించే విధంగా గోడలపై చక్కని రాతలు రాయించారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రైవేట్ లో చదివిస్తూ వేలాది రూపాయల డబ్బును వృధా చేసుకుంటున్నారని, ప్రైవేటు పాఠశాలల్లో కంటే నాణ్యమైన, శాస్త్రీయమైన విద్యను ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారన్నారు. ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలాగా, ఏ ప్రైవేట్ పాఠశాల కూడా లేదని, ఊషన్నపల్లి గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలందరినీ ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చదివించాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్లసమ్మయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందించిన అనుముల అశోక్ రెడ్డికి, వారి తండ్రి, తమ్ముడు రాజేశం, శ్రీనివాస్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య వారిని అభినందించారు. పిల్లల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులందరూ అనుముల అశోక్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈర్ల సమ్మయ్య కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, దాత అనుముల అశోక్ రెడ్డి, అనుముల శ్రీనివాసరెడ్డి, ప్రముఖ పాత్రికేయుడు ముస్కు అశోక్, గంగారం గ్రామపంచాయతీ సర్పంచి రేకుల జ్యోతి భర్త రేకుల రఘు, అనుముల రాజేశం, అనుముల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల్లో కాంగ్రెస్ రాజకీయాలు..


బీజేపీ మహిళా వార్డు సభ్యురాలికి అవమానం!

ప్రజాప్రతినిధుల మధ్య వివక్ష తగదు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు బీజేపీ ఫిర్యాదు

శ్రీరాముడి ఊరేగింపును నిలిపివేసి, రికార్డింగ్ డ్యాన్సులకు పెద్దపీట వేస్తారా?

బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మండిపాటు



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన విజయదశమి (దసరా) వేడుకల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తీవ్ర రాజకీయ వివక్షకు పాల్పడిందని, గ్రామ పంచాయతీకి చెందిన బీజేపీ మహిళా వార్డు సభ్యురాలిని ఘోరంగా అవమానించారని బీజేపీ నాయకులు మండిపడ్డారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్‌పై సదరు మహిళా వార్డు సభ్యురాలి ఫోటోను ప్రదర్శించకుండా ఉద్దేశపూర్వకంగా మినహాయించడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల మధ్య పార్టీల ఆధారంగా వివక్ష చూపడం ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని నాయకులు పేర్కొన్నారు. దసరా వంటి పండుగలు ప్రజలందరూ కలిసిమెలిసి జరుపుకునే సామాజిక, సాంస్కృతిక వేడుకలని, అలాంటి సందర్భాల్లో దిగజారుడు రాజకీయాలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు.అని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎంపీడీవో అందుబాటులో లేకపోవడంతో జూనియర్ సహాయకుడికి బీజేపీ నాయకులు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ.. దసరా పండుగ అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, అలాంటి పవిత్రమైన వేడుకను రికార్డింగ్ డ్యాన్సులతో హిందూ సంప్రదాయాలను భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ మెప్పు కోసం, మంత్రి తమ్ముడి రాక కోసం రావణాసుర వధను, శ్రీరాముడి ఊరేగింపును గంటల తరబడి నిలిపివేయడం సరికాదన్నారు. దేవుణ్ని సైతం గంటల పాటు ఆపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని విమర్శించారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కించపరిచేలా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, జిల్లా ఎస్సి మోర్చా కార్యదర్శి జనగామ పోచయ్య, మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్ కుమార్, బీజేపీ నాయకులు దాడిగేలా వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘాలకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ బహుమతి...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి శోభాయామానంగా దుర్గాదేవి శోభయాత్ర ఘనంగా నిర్వహించారు.ఈ శోబయాత్రలో 50మంది ఒగ్గు కళాకారులు,20మంది చిడతల కళాకారులు,మహారాష్ట్రకు చెందిన ప్రత్యేక బ్యాండు కళాకారులు,200 మంది మహిళలతో పెద్ద ఎత్తున కోలాటం,ప్రసిద్ధ భజన బృందంతో భజన కార్యక్రమాలు నిర్వహించి,పలు సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరించారు.ఆర్యవైశ్య,యువజన మహిళ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శోభాయాత్రకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు దక్కింది.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘాలకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధి అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు రేణికుంట్ల శ్రీనివాస్,నల్మాసు సంతోష్,పున్నం చంద్రు,పుల్లూరు వెంకటేష్,బాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రతికూల ప్రభావాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నీరు, విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజలూ భాగస్వాములు కావాలి

తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులకు ముందస్తు ఆదేశాలు



భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) : ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుని వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు పెరగడం వంటి ప్రతికూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజలు కూడా భాగస్వాములై విద్యుత్, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నీరు ప్రతి ఒక్కరికీ అత్యంత విలువైన సహజ వనరు అని, రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, సాగునీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించుకోవాలని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా విద్యుత్ వినియోగంలోనూ పొదుపు పాటించాలని, అవసరం లేనప్పుడు లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆపివేయాలని సూచించారు. విద్యుత్‌ను అనవసరంగా వినియోగించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా విద్యుత్ డిమాండ్‌ను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నీరు, విద్యుత్ పొదుపును ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి ఆచరించాలని, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగానికి ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చారకపుల్ల రెండెడ్డి

ఎమ్మెల్సీ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి-మంత్రి శ్రీధర్ బాబు





శంషాబాద్, (లోకల్ గైడ్): రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు చూసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు మేధావులు, విద్యా వంతులు మద్దతునిస్తూ తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని గురువారం శంషాబాద్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పాలనకు మద్దతుగా నిలుస్తూ విద్యావంతులు, ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తమ అమూల్యమైన మద్దతు తెలపాలని కోరారు. రాబోయే ఎన్నికల కోసం పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో సన్నద్ధం కావాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మండల, డివిజన్ కమిటీలు పూర్తి చేసుకొని పార్టీని బలోపేతం చేస్తూ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐపీసీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ గారు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, టి. రామ్మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మనోహర్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మేయర్ మల్కాజ్ గిరి జిల్లా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు దార సింగ్ జాదవ్, పీసీసీ నాయకులు, జిల్లా నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షులు వివిధ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


టస్సార్ పట్టు పురుగుల పెంపకం కేంద్రాలను పరిశీలించిన సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్

పట్టు రైతులకు పంచాయతీ తరపున పూర్తి సహకారం -- సర్పంచ్ హామీ



భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) : గ్రామంలో నిర్వహిస్తున్న టస్సర్ పట్టు పురుగుల పెంపక కేంద్రాన్ని మరియు పంట పొలాలను స్థానిక గ్రామ సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్ గురువారం నాటి రోజున క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పట్టు పురుగుల పెంపకం, వాటి ఎదుగుదల విధానం మరియు రాబడి దిగుబడి వివరాలను రైతులకు అడిగి తెలుసుకున్నారు. పట్టు పురుగులకు సోకుతున్న రకరకాల వ్యాధులు, కీటకాల ఉధృతి గురించిన సమస్యలను రైతులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కార మార్గాలు మరియు రైతులకు ఎదురవుతున్న పలు ఇబ్బందులపై ఆమె వివరంగా మాట్లాడారు. సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్ మాట్లాడుతూ మన గ్రామంలో పట్టు పరిశ్రమను నమ్ముకుని ఉపాధి పొందుతున్న రైతులకు పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తాం. పట్టు పురుగులకు వ్యాధులు రాకుండా సంబంధిత సెరికల్చర్ శాఖ అధికారులతో మాట్లాడి, అవసరమైన మందులు, సలహాలు త్వరలోనే అందుబాటులోకి తెస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్, వార్డు సభ్యులు, మొహమ్మద్,నల్లబుగా సమ్మయ్య స్థానిక నాయకులు మరియు పట్టు రైతులు పాల్గొన్నారు.


టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా ఉన్నం సుబ్బారావు నియామకం.



హైదరాబాద్, **(లోకల్ గైడ్):** రాష్ట్రవ్యాప్తంగా న్యాయ విభాగాన్ని బలోపేతం చేయడం, న్యాయవాదుల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఉన్నం సుబ్బారావు అన్నారు. గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) లీగల్ సెల్ వైస్ చైర్మన్ గా ఉన్నం సుబ్బారావు నియమితులయ్యారు. ప్రస్తుతం ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ తెలంగాణ స్టేట్ హెడ్ (సి ఏ), టీపీసిసి ఇంటలెక్చువల్ సెల్ వైస్ చైర్మన్ గా ఉన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ న్యాయ విభాగాన్ని మరింత పటిష్ఠం చేయడం, సంస్థాగత కార్యకలాపాలను విస్తరించడం, న్యాయవాదులు, న్యాయ నిపుణుల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో భాగంగా ఈ నియామకం చేపట్టారు. టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర, జిల్లా స్థాయి విభాగాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడంతో పాటు, క్షేత్రస్థాయిలో న్యాయ విభాగం కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించనుంది. దీనిలో భాగంగా గాంధీభవన్లో తెలంగాణ స్టేట్ లీడర్ సెల్ ఆధ్వర్యంలో ఆల్ డిస్ట్రిక్ ఎగ్జిక్యూటివ్ కమిటీస్తో మీటింగ్ ఏర్పాటు చేసి భవిష్యత్తు ప్రకటించనున్నారు. టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ శ్రీ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సమన్వయంతో పనిచేస్తూ న్యాయ విభాగం సంస్థాగత బలోపేతం, న్యాయవాదుల సంక్షేమం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, న్యాయ అవగాహన కార్యక్రమాల విస్తరణకు ఉన్నం సుబ్బారావు కృషి చేయనున్నారు. ముఖ్యంగా రాజ్యాంగ విలువల పరిరక్షణ, ప్రజాస్వామ్య సూత్రాల పటిష్ఠత, సామాజిక న్యాయం, సామాన్య ప్రజలకు న్యాయ సహాయం అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలకు టీపీసీసీ లీగల్ సెల్ ప్రాధాన్యం ఇవ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులతో బలమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం, జిల్లా స్థాయి కమిటీలను క్రియాశీలకంగా తీర్చిదిద్దడం, న్యాయపరమైన అంశాలపై సమష్టిగా స్పందించే వ్యవస్థను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ముందుకు సాగనుందన్నారు. ఉన్నం సుబ్బారావు నియామకంతో టీపీసీసీ లీగల్ సెల్ సంస్థాగత నిర్మాణం మరింత బలోపేతమై, రాష్ట్రవ్యాప్తంగా న్యాయ విభాగం కార్యకలాపాల విస్తరణకు కొత్త ఊపు లభిస్తుందని భావిస్తున్నారు...ఈ సందర్భంగా అనునిత్యం అండగా ఉంటూ ప్రోత్సహిస్తున్న ఏ ఐ సి సి సెక్రటరీ & ఒడిస్సా స్టేట్ కాంగ్రెస్ ఇంచార్జ్ జెట్టి కుసుమ కుమార్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉన్నం సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు.

భర్త,బంధువుల దాడితో భార్య మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి



చౌటుప్పల్, అక్టోబర్ 22, (లోకల్ గైడ్): చౌటుప్పల్ మండలం మల్కాపూర్ గ్రామంలో వివాహిత ప్రియాంక మాల్ (26) మృతి చెందారు. చౌటుప్పల్ సీఐ జి. మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రం బార్మేర్ జిల్లా సోమేసరా నయా గ్రామానికి చెందిన ప్రియాంక మాల్, తన భర్త పరాస్ మాల్‌తో కలిసి మల్కాపూర్‌లో నివాసం ఉంటూ కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు.ఈ నెల 21వ తేదీ రాత్రి భర్త, అత్తమామలు ఆమెపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడడంతో ఆమెను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని మలక్‌పేట యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం 22 ఉదయం 10:15 గంటలకు ప్రియాంక మృతి చెందారు.ఈ ఘటనపై గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టినట్లు సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

యాసంగిలో 'వరి' వద్దు ఆధునిక పద్ధతుల్లో ' ఆరుతడి ' పంటలతోనే లాభాల పంట

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 22(లోకల్ గైడ్) : ప్రస్తుత ఎల్ నినో (ఎలా నీనోట్లో) పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం తగ్గడం, భూగర్భ జలమట్టాలు పడిపోవడంతో వ్యవసాయ శాఖ రైతులకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి పంటకు బదులుగా అందుబాటులో ఉన్న నీటి వనరులను బట్టి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలను ఎంచుకోవాలని అధికారులు గట్టిగా సూచిస్తున్నారు. రైతులు ఈ కరువు పరిస్థితులను తట్టుకుని, పెట్టుబడి నష్టపోకుండా తక్కువ సాగు వ్యయం తో గరిష్ట లాభాలు సాధించేందుకు వీలుగా ఆయా ఆరుతడి పంటల కాలపరిమితి, సగటు దిగుబడి, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తాజా కనీస మద్దతు ధరల (ఎం స్ బి రేట్స్ 2026-27) వివరాలతో పాటు నీటిని, పెట్టుబడిని పొదుపు చేసే ఆధునిక సాగు పద్ధతుల సమగ్ర సమాచారం : ప్రత్యామ్నాయ పంటల వివరాలు & మద్దతు ధరల (యాసంగి 2026-27) నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు, గరిష్ట మార్కెట్ ధర మరియు తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను ఎంచుకోవడమే రైతులకు లాభదాయకం. 1. నువ్వులు (సేశామ్యూమ్) --- అత్యధిక వాణిజ్య విలువ గల పంట మేలైన విత్తన రకాలు: శ్వేత (గౌరీ), యెలమంచిలి-1, యెలమంచిలి-61 పంట కాలపరిమితి & దిగుబడి: 80 -- 85 రోజులు । ఎకరానికి 3 -- 4 క్వింటాళ్లు మద్దతు ధర (ఎం స్ పీ 2026-27): క్వింటాలుకు ?10,346 (ప్రత్యామ్నాయ పంటలన్నింటిలో కెల్లా అత్యధిక ధర) కీలకమైన నీటి అవసర దశలు: పూత దశ కాయలు ఊరే దశ. యాసంగి చివర్లో వచ్చే ఉష్ణోగ్రతలకు ఇది బాగా తట్టుకుంటుంది. 2. పెసర (గ్రీన్ గ్రామ) మినుము (బ్లాక్ గ్రామ) --- భూమి సారాన్ని పెంచే పంటల్ను మేలైన విత్తన రకాలు: పెసర: ఎం జీ జీ 295, ఎం జీ జీ 348, గ్ 42 । మినుము: ల్ బి జీ 752, ల్ బి జీ 787,ఖ్ఖ 31 ్న పంట కాలపరిమితి & దిగుబడి: 65 -- 85 రోజులు । ఎకరానికి 5 -- 7 క్వింటాళ్లు మద్దతు ధర (ఎం స్ పీ 2026-27): పెసరకు ?8,780, మినుముకు ?8,200 (క్వింటాలుకు) కీలకమైన నీటి అవసర దశలు: పూత ప్రారంభ దశ మరియు కాయలు ఊరే దశ. 3. పొద్దుతిరుగుడు (సన్ఫ్లవర్) మేలైన విత్తన రకాలు: కే బి స్ హోయ్ 44, 53, 78, న్ డి స్ హోయ్ 1012, ణ=ాన 1 పంట కాలపరిమితి & దిగుబడి: 90 -- 100 రోజులు । ఎకరానికి 8 -- 10 క్వింటాళ్లు మద్దతు ధర (ఎం స్ పీ 2026-27): క్వింటాలుకు ?8,343 కీలకమైన నీటి అవసర దశలు: మొగ్గ దశ, పూత వికసించే దశ గింజ గట్టిపడే దశ. 4. వేరుశనగ (గ్రౌండనట్) --- ఎకరానికి అత్యధిక ఆదాయం ఇచ్చే అవకాశం మేలైన విత్తన రకాలు: కే 6 (కదిరి-6), ఖ్ఘఎఅతీఅ-9, వశిష్ట(టీసీగ్స్ 1694) జీ 201, నారాయణి పంట కాలపరిమితి & దిగుబడి: 105 -- 115 రోజులు । ఎకరానికి 10 -- 12 క్వింటాళ్లు మద్దతు ధర (ఎం స్ పీ 2026-27): క్వింటాలుకు ?7,517 కీలకమైన నీటి అవసర దశలు: పూత దశ (25వ రోజు), ఊడలు దిగే దశ (45వ రోజు) కాయ ఊరే దశ. 5. శనగ (గ్రామ / చిక్కెపే) మేలైన విత్తన రకాలు: జై ఏ ఐ 9218, జై జీ 11, న్ బిఈ జీ 3, కే ఏ కే 2 పంట కాలపరిమితి దిగుబడి: 95 -- 110 రోజులు । ఎకరానికి 8 -- 10 క్వింటాళ్లు మద్దతు ధర (ఎం స్ పీ 2026-27): క్వింటాలుకు ?5,875 కీలకమైన నీటి అవసర దశలు: పూత దశ కాయ తొడుగు/గింజ కట్టే దశ. 6. తృణధాన్యాలు (జొన్న మొక్కజొన్న) రబీ జొన్న (సాఘుమ్): సి స్ ఎం 216=, వీ 35-1 (మల్దండి) । 110 -- 120 రోజులు । మద్దతు ధర ?4,023 (ఎకరానికి 12--15 క్వింటాళ్ల దిగుబడి) మొక్కజొన్న (మైజ్):డి హోయ్ ఎం -117, డి హోయ్ ఎం -121, డి హోయ్ ఎం -206 । 115 -- 125 రోజులు । మద్దతు ధర ?2,410 (ఎకరానికి 25--30 క్వింటాళ్ల భారీ దిగుబడి) ఖర్చు మరియు నీటిని ఆదా చేసే ఆధునిక సాగు పద్ధతులుఎల్ నినో వల్ల ఏర్పడే నీటి కొరతను అధిగమించేందుకు సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి పలికి, ఈ క్రింది ఆధునిక పద్ధతులను ద్వారా నీరు వృధా చేయకుండా తక్కువ పెట్టుబడి తో మంచి లాభాలను పొందవచ్చు

ఎల్ నినో హెచ్చరిక



వాటి వివరాలు : మొక్కజొన్న, జొన్న పంటల్లో 'జోడు సాలు పద్ధతి' (పైరెడ్ రో సిస్టం)ఈ విధానంలో రెండు వరుసల మధ్య దూరాన్ని తగ్గించి (సుమారు 45 సెం.మీ.), ప్రతి రెండు వరుసల జంట తర్వాత ఎక్కువ ఖాళీ స్థలాన్ని (సుమారు 75 నుండి 90 సెం.మీ.) వదులుతారు. 30-35% నీటి ఆదా: వెడల్పాటి స్థలం ఉన్న వరుసల మధ్య మాత్రమే నీటి కాల్వలు చేయడం వల్ల నీరు వృధా కాకుండా ఆదా అవుతుంది. అదనపు ఆదాయం: మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో పెసర, మినుము లేదా నువ్వులను అంతర పంటలుగా వేసి అదనపు లాభాలు పొందవచ్చు. వరి పొలాలలో 'జీరో టిల్లేజ్' (భూమిని దున్నకుండా చేసే వ్యవసాయం)యాసంగిలో వరి వేయని వరి పొలాలలో (రైస్ ఫేల్లోస్) వరి కోతలు పూర్తికాగానే, నేలలోని పదును ఆరిపోకముందే ట్రాక్టర్లతో దున్నకుండా నేరుగా మొక్కజొన్న, జొన్న, మరియు పొద్దుతిరుగుడు పంటలను విత్తుకోవాలి. 4,000 - ?5,000 పెట్టుబడి ఆదా: దుక్కి దున్నడం, గట్లు వేయడం వంటి ఖర్చులు పూర్తిగా తప్పుతాయి. తేమ సంరక్షణ: భూమిని దున్నకపోవడం వల్ల నేలలోని సహజ తేమ ఆవిరి కాకుండా ఉంటుంది. దీనివల్ల ప్రారంభ దశలో 1-2 తడుల నీటి అవసరం తప్పుతుంది.కీలక సమగ్ర యాజమాన్య పద్ధతులువిత్తన శుద్ధి పోషకాలు: పప్పుధాన్యాల పంటలైన శనగ, పెసర, మినుములకు విత్తేటప్పుడే రైజోబియం సంస్కృతితో విత్తన శుద్ధి చేయడం ద్వారా సత్రజని స్థిరీకరణ జరిగి ఎరువుల ఖర్చు తగ్గుతుంది. వేరుశనగలో ఊడలు దిగే 40-45 రోజుల దశలో ఎకరానికి 200 కిలోల జిప్సం వేయడం వల్ల కాయ లోపల గింజ గట్టిగా ఊరుతుంది. సకాలంలో రక్షణ చర్యలు: మొక్కజొన్నలో ఆశించే ప్రధాన శత్రువైన కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా. లీటరు నీటికి కలిపి సుడులలో పడేలా పిచికారీ చేయాలి.పొద్దుతిరుగుడులో గింజ గట్టిపడటానికి పూత దశలో బోరాన్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయడం.ఆమోదయోగ్యమైన చర్య. వరి పొలాలలో జీరో టిల్లేజ్ పద్ధతిని, నీటి లభ్యతను బట్టి జోడు సాలు పద్ధతిని పాటిస్తూ, తక్కువ నీటితో మరియు తక్కువ సాగు వ్యయం తో ఈ ఎల్ నినో కరువు సీజన్‌ను కూడా రైతులు లాభసాటిగా మార్చుకోవచ్చు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. ఉపాధి హామీ పనులపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..!



ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత పెరిగి, వర్షాలు తగ్గే పరిస్థితులు ఏర్పడితే ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క తెలిపారు. తాగునీటి సరఫరాకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకునేలా అధికారులకు సూచనలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి భవిష్యత్తు అవసరాలకు నిల్వ చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ములుగు: ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత పెరిగి, వర్షాలు తగ్గే పరిస్థితులు ఏర్పడితే ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క తెలిపారు. తాగునీటి సరఫరాకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకునేలా అధికారులకు సూచనలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి భవిష్యత్తు అవసరాలకు నిల్వ చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

రామప్ప చెరువులో 29 అడుగుల నీటి నిల్వ

ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని రామప్ప చెరువు, అక్కడి డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టును మంత్రి సీతక్క పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులో ప్రస్తుతం 29 అడుగుల మేర నీరు అందుబాటులో ఉందని తెలిపారు. గోదావరి నుంచి నీటిని పంపింగ్ చేసి చెరువులు, పరిసర ప్రాంతాలకు సరఫరా చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. నీటి నిల్వలు, సరఫరా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో రెండు రోజుల్లో నీటిని విడుదల చేసేలా సంబంధిత అధికారులను మంత్రి సూచించారు.రామప్ప చెరువులోని నీటిని డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసి ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట, మల్లంపల్లి పరిసర ప్రాంతాలతో పాటు భూపాలపల్లి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రామాల్లో నీటి లభ్యత, చెరువుల పరిస్థితి, భూగర్భ జలమట్టాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

ఉపాధి హామీ పనులతో నీటి సంరక్షణ

వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం, భవిష్యత్తు అవసరాలకు నిల్వ చేసుకోవడం అత్యంత కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, నీటి కుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, బోర్ల రీచార్జ్ వంటి పనులను విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో నీటి సంరక్షణ పనుల ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. సర్పంచులు, గ్రామస్థులు ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు.

ప్రకృతి వైపరీత్యాలపై రాజకీయాలు వద్దు

అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి పరిణామాలను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదని సీతక్క అన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఎదురయ్యే సవాళ్లను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

సాగునీటి అవసరాలతో పాటు ప్రజలకు తాగునీరు అందించడమే ప్రథమ ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. రామప్ప--లక్నవరం కాలువ వంటి ప్రతిపాదిత ప్రాజెక్టులతో పాటు ప్రత్యామ్నాయ నీటి వనరుల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని ప్రజలకు మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో ఖమ్మం పాకబండ బజార్‌లో ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

శ్రీ నవదుర్గా ఉత్సవ కమిటీ చైర్మన్ కడవంచి బిచ్చాపతి, వైస్ చైర్మన్ వస్తం తిరుపతిరావు





లోకల్ గైడ్ (ప్రతినిధి)

ఖమ్మం, అక్టోబర్ 21: ఖమ్మం నగరంలోని పాకబండ బజార్ బేడ బుడగ జంగాల కాలనీలో శ్రీ నవదుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో నగరంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాటాలు ఆడుతూ, అమ్మవారి పాటలకు డీజే నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. పాకబండ బజార్ నుంచి ప్రారంభమైన శోభాయాత్ర ఖమ్మం నగరంలోని వివిధ ప్రాంతాల మీదుగా కొనసాగింది. అనంతరం ధంసలాపురం చెరువు నిమజ్జన ఘాట్ వద్ద దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేసి భక్తులు అమ్మవారికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. శ్రీ నవదుర్గా ఉత్సవ కమిటీ చైర్మన్ కడవంచి బిచ్చాపతి, వైస్ చైర్మన్ వస్తం తిరుపతిరావు ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించడంతో పాటు భవానీ స్వాములతో భజన కార్యక్రమాలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు సిరిగిరి కృష్ణంరాజు, సాయి, మణికంఠ, చెర్రీ, తరుణ్, ఎస్. సాయి, దుర్గా, భవానీ, అన్నపూర్ణ, చాముండేశ్వరి, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయం అదనపు కలెక్టర్: భాస్కరరావు

ఘనంగా 174వ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి అక్టోబర్ 22, (లోకల్ గైడ్): గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పండుగ సాయన్న సమాజంలోని పేదలు, బలహీన వర్గాల ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన జీవితం, పోరాట స్ఫూర్తి, సమాజం పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘ నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\